ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
ఆదివారం 1 జూన్ 2025



ఉష్ణోగ్రత (అంచనా)

1-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	40	28
తెనాలి	40	28
నరసరావుపేట	41	28
బాపట్ల	40	28
రెంటచింతల	40	28
చీరాల	40	28



ఓ తండ్రి తన కొడుక్కి.. పక్కింటి కుర్రాడి కంటే ఖరీదైన బైక్ కొనిచ్చాడు. ఆ కుర్రాడి కంటే మార్కులు తక్కువ వచ్చినప్పుడు.. 'వాడి కంటే మంచి బైక్ కొనిచ్చాను. ఎక్కువ మార్కులు ఎందుకు రాలేదు..' అని కొడుకుపై తిట్ల పురాణం ఎత్తుకున్నాడు. కానీ, బైక్‌కు, మార్కులకు ఉన్న సంబంధం ఏంటో గుర్తించలేక పోయాడు.

పిల్లల మనసు తెల్లకాగితం లాంటిది. దాని మీద ఏమి రాస్తే.. అదే వారి జీవితం అవుతుంది. రాసేది ఎప్పటికీ చెరిగిపోకుండా.. మంచి పెన్నుతో ఒకేసారి రాయండి. అంతేగాని కావాల్సినప్పుడల్లా చెరిపివేసే పెన్సిల్‌తో రాయకండి.

- రూసో, ఫ్రెంచి తత్వవేత్త(1712-1798)



sunday special

పోలికలే పసి ప్రాయానికి ప్రమాదం

- పిల్లలపై పెరుగుతున్న తల్లిదండ్రుల ఒత్తిడి
- స్పష్టతలేని లక్ష్యాల వేటలో చిన్నారులకు శిక్షణ
- మానసిక వేదనలో కౌమారం
- ఆరోగ్యంపై పడుతున్న ప్రభావం

పెంపకంలో పెరుగుతున్న వ్యత్యాసాలు

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అంతర్జాతీయ స్థాయిలో రాణించి, ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు సాధించింది. ఆమెను స్ఫూర్తి పొందిన చాలా మంది తల్లిదండ్రులు వెంటనే తమ పిల్లలను బ్యాడ్మింటన్ అకాడమీల్లో చేర్పించారు. సమయం కుదరకో.. ఇతర ఇబ్బందుల వల్లనో నాలుగైదు నెలల తరువాత కొంతమంది ఆ ప్రయత్నం విరమించుకున్నారు. ఇటీవల ఐపీఎల్‌లో 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవన్షి రాజస్థాన్ రాయల్స్ తరపును ఎంట్రీ ఇవ్వడంతో.. మరికొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను క్రికెట్ అకాడమీలకు శిక్షణ కోసం పంపిస్తున్నారు.

గుంటూరు(తూర్పు), మే 31 (ఆంధ్రజ్యోతి): ఇతరుల పిల్లలు చదువు, క్రీడలు తదితర రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే.. తమ పిల్లలను కూడా అదే స్థాయిలో చూసుకోవాలని చాలామంది తల్లిదండ్రులు భావిస్తారు. వారిని స్ఫూర్తి పొంది ఆయా రంగాల్లో రాణించాలని తమ చిన్నారులకు కొత్త మార్గాలను నిర్దేశిస్తుంటారు. కొంతకాలానికి మరో చోట ఎవరో ఏదో సాధిస్తే.. మీరు కూడా అది నేర్చుకోవాలంటూ అందులో శిక్షణ ఇప్పిస్తుంటారు. తల్లిదండ్రుల ఈ ఆలోచనా ధోరణే.. ప్రస్తుత తరాన్ని గందరగోళంలోకి నెట్టేస్తోంది. తమను ఎలా చూసుకోవాలని అమ్మ నాన్నలు అనుకుంటున్నారో అర్థం కాక.. పసి వయసులోనే.. మానసిక వేదనకు (మిగతా 8వ పేజీలో)

కాల్వలకు కాసులు



నరసరావుపేట : ఇది మైనర్ కాలువే.. కాల్వ కనిపించనంతగా పెరిగిన జమ్ము

ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక.. తూటికాడ, నాచుతో నిండిపోయి.. సాగునీరు పారుదలకు అవకాశం లేక అధ్వానంగా మారిన కాల్వలకు మోక్షం కలిగింది. ముందస్తు రుతు పవనాలతో వర్షాలు పడుతుండగా.. పదునెక్కిన పొలాలను రైతులు సాగుకు సిద్ధం చేస్తుండగా.. సాగునీటికి దిగులు లేకుండా చేసేందుకు ప్రభుత్వం కాల్వల మరమ్మతులకు నిధులు కేటాయించింది. సాగునీటి కాల్వల దుస్థితిపై సమగ్రంగా అవగాహన ఉన్న సాగునీటి సంఘాలకే నిర్వహణ, మరమ్మతులు చేపట్టేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సాగునీటి సంఘాలు ముందుకు రాని ప్రాంతాల్లో స్వల్పకాలిక టెండర్లు నిర్వహించి కాల్వల మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆయా మరమ్మతు పనులు సత్వరం చేపట్టాలని రైతు లు కోరుతున్నారు. మరమ్మతు పనులు సక్రమంగా.. సమగ్రంగా జరిగితే ఆయకట్టులోని చివరి భూములకు కూడా పుష్కలంగా సాగునీరు అందే అవకాశం ఉంటుంది. మరి పనులు ఏవిధంగా జరుగుతాయో చూడాలి.

- ఎట్టకేలకు మరమ్మతులకు మోక్షం
- సాగర్ పరిధిలో 801 పనులు గుర్తింపు
- రూ.37.44 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- సాగునీటి సంఘాలకు పనులు కేటాయిస్తూ ఆదేశాలు
- సంఘాలు ముందుకు రాని చోట స్వల్పకాలిక టెండర్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(నరసరావుపేట, బాపట్ల - ఆంధ్రజ్యోతి)

అధ్వానంగా ఉన్న సాగర్ కాల్వల బాగుకు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. 'కాసుల పారుదల కనిపించడం లేదు' అనే శీర్షికతో కాల్వల అధ్వాన స్థితిపై ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనంపై ప్రభుత్వం స్పందించింది. రూ.37.44 కోట్లు నిధులు మంజూరు చేసింది. జల వనరుల శాఖ గుర్తించిన 801 అత్యవసర పనులు చేపట్టేందుకు అధికారులు (మిగతా 8వ పేజీలో)

ఈ పనులు చేపట్టాలి..

- కాల్వల్లో ఐదేళ్లుగా పెరిగిన కంప చెట్లను, అల్లుకుపోయిన జమ్ము, తూటుకాడ, రబ్బరు మొక్కలను తొలగించాలి.
- పగిలిపోయి దెబ్బతిన్న డ్రాపులు, షట్టర్లకు మరమ్మతులు చేయాలి.
- షట్టర్లు లేక పోవడంతో సాగునీరు వృథాగా వాగుల్లో పారుతున్నది. వృథాను అరికట్టేందుకు షటర్ల ఏర్పాటు తక్షణావసరం.



తరగతి మారదా?

- గుంటూరులోని కేవీపీ కాలనీలోని కొల్లిశారదా మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ దుస్థితి

- మరో పది రోజుల్లో బడులు ప్రారంభం
- పాఠశాలల్లో అసంపూర్తిగానే నిర్మాణాలు
- అరకొర పనులతో గతేడాది విద్యార్థులకు ఇక్కట్లు
- ఈ ఏడాదీ గదుల కొరతతో ఇబ్బందులు
- తప్పేలా లేవని ఆందోళన
- వరండాలు, చెట్ల కింద చదువులు తప్పవని ఉపాధ్యాయుల ఆవేదన

గుంటూరు(విద్య), మే 31 (ఆంధ్రజ్యోతి): మరో పది రోజుల్లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. అయితే గత ఏడాది గదులు కొరత.. పాఠశాల ఆవరణలో నిర్మాణ సామగ్రితో.. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో అయినా నిర్మాణాలు పూర్తి చేసుకుని గదుల కొరత తీరి సాఫీగా బోధన జరుగుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. ఈ ఏడు కూడా (మిగతా 8వ పేజీలో)

నిలిచిన కంటి వైద్య పరీక్షలు

- ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయిస్తున్న పేదలు

అద్దంకి, మే 31 (ఆంధ్రజ్యోతి): పేదలకు కంటి వైద్యం దూరమయ్యే పరిస్థితి నెలకొంది. గతంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్యపరీక్షలు చేశారు. సీహెచ్‌సీలలో గతంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ల అద్దాలు అందజేసేవారు. అయితే గత ఏడాది



అద్దంకి సిహెచ్‌సీలో ఫ్లెక్సీ కే పరిమితమైన సదరం క్యాంప్

సెప్టెంబరులో అపోలో సంస్థ గడువు ముగియడంతో సేవలు నిలిచిపోయాయి. దీంతో కంటి పరీక్షలకు ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయించాల్సి వచ్చింది. కొన్ని చోట్ల ఆప్తమాలమిక్ అధికారులు అందుబాటులో ఉన్న చోట మాత్రం మొక్కుబడిగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. అత్యధిక శాతం సీహెచ్‌సీలో కంటి పరీక్షలు నిర్వహించడం లేదు. జిల్లాలో అద్దంకి, మార్టూరు, పర్చూరు, నగరం, కూచినపూడి, వేమూరు, పిట్టలవానిపాలెం, నిజాంపట్నంలలో సీహెచ్‌సీల్లో గతంలో కంటి పరీక్షలు నిర్వహించేవారు. పరీక్షలు తర్వాత నివేదికల ఆధారంగా 15 రోజుల నుంచి నెల రోజుల లోపు కళ్లజోళ్లు అందేవి. దీంతో పేదలకు ఎలాంటి ఖర్చు లేకుండానే కంటి పరీక్షలతో పాటు అద్దాలు లభించేవి. ప్రస్తుతం ప్రైవేట్ వైద్యశాలలను ఆ శ్రయించి పేదలు వేలకు వేలు ఖర్చు చేసుకుంటున్నారు. దీంతో పలువురు పేద కుటుంబాలు కంటిచూపు తగ్గినా ఎలాంటి పరీక్షలు చేయించుకోకుండా మిన్నకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి గతంలో వలే అన్ని సీహెచ్‌సీలలో కంటి పరీక్షలు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


సదరం పరీక్షలకు కష్టాలే...

గతంలో సదరం పరీక్షలు సీహెచ్‌సీలలో నిర్దేశించిన తేదీలలో జరిగేవి. ఆయా తేదీల్లో ఇతర ప్రాంతాల నుంచి వైద్యులు వచ్చి స్లాట్‌లు బుక్ చేసుకున్న అంగవైకల్యం ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే వారు. అయితే ప్రస్తుతం కొన్ని వైద్యశాలలకు మాత్రమే ఆ సేవలను పరిమితం చేశారు. దీంతో సదరం పరీక్షల కోసం దూరప్రాంతం వెళ్లాల్సి వస్తోంది.

యోగా సాధనతో ఆరోగ్యం

కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): యోగా సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అందరూ యోగా సాధన చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. శనివారం యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో యోగా కార్యక్రమం జరిగింది. తొలుత యోగా గురువు పతంజలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన కలెక్టర్ అందరితో కలిసి ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వీకులు, మహర్షులు వేల సంవత్సరాల క్రితం యోగాను అభివృద్ధి చేసి ఒక పరంపరగా ప్రపంచానికి అందించారన్నారు. ఆరోగ్యాన్ని, జీవనశైలిని మెరుగు పర్చుకోవడానికి యోగాను అలవర్చుకోవాలన్నారు. క్యాన్సర్, బీపీ, షుగర్, గుండెజబ్బులు, కీళ్లనొప్పులు, వెన్నుపూస సంబంధిత వ్యాధులను యోగా ద్వారా తగ్గించుకోవచ్చని తెలిపారు. జిమ్‌లు కంటే యోగా వల్ల జీవకళ, ధైర్యం, ప్రశాంతత లభిస్తాయన్నారు.



యోగ చేస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి

- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. అధికారులు, విద్యార్థులతో పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, పర్యాటకశాఖాధికారి నాగిరెడ్డి, ఆర్డీవో పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న మినీస్టేడియం

మినీస్టేడియం ఎప్పటికో?

- గత ఐదేళ్లూ నిలిచిన పనులు
- ఏడాదిగా పట్టించుకోని పాలకులు

రేపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): రేపల్లెలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మినీ స్టేడియం ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియడంలేదు. గత టీడీపీ ప్రభుత్వంలో విద్యార్థులు, క్రీడాకారుల కోసం మినీ స్టేడియాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్ల నిధులను విడుదల చేయలేదు. దీంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే ఆపివేశారు. మినీస్టేడియం అందుబాటులోకి వస్తుందని ఆశించిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వంలో అయినా పనులు జరుగుతాయని ఆశించారు. అయితే ఏడాదిగా ఆ పనుల ఊసే ఎత్తకపోవడంపై క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నిధులు విడుదల చేసి మినీ ఆడిటోరియాన్ని పూర్తి చెయ్యాలని అటు విద్యార్థులు ఇటు క్రీడాకారులు కోరుతున్నారు.

ఒకరోజు ముందే పెన్షనోత్సాహం

పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

అమృతలూరు, బాపట్ల, చీరాల, మే 31 (ఆంధ్రజ్యోతి): జూన్ 1న పంపిణీ చేయాల్సిన పింఛన్లను ఒక రోజు ముందుగానే శనివారం జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేశారు. పండుగ వాతావరణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఒకరోజు ముందే నగదు చేతికి రావడంతో అవ్వాతాతల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. బాపట్ల 9వవార్డు చిల్లర గొల్లపాలెంలో కలెక్టర్ వెంకటమురళి, 24వవార్డు ఇమ్మడిశెట్టివారిపాలెంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, అమృతలూరు మండల పరిధిలోని మోపర్రులో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, చీరాల మున్సిపాల్టీ 26, 27 వార్డుల్లో, వేటపాలెం, దేశాయిపేట తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొండయ్య పింఛన్లను పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఆనందబాబు



చీరాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారిగంగాధర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, ఎంపీటీసీ కొడాలి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

- బాపట్లలో పింఛన్ల పంపిణీ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి వారి అవసరాలు గుర్తించి ముందుగానే పెన్షన్లు ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘునాథరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కుట్టుబోయన రమేష్, నాయకులు అల్లం గోపీకృష్ణ, కూచిపూడి శ్యామ్‌సుందర్, మందపాటి ఆంద్రేయ, అశోక్, భీమా లీలాకృష్ణ, శ్రీనివాసరావు, ధర్మేంద్రరెడ్డి, ఫరీద్‌మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.
- చీరాలలో పింఛన్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. దేశాయిపేట పోలేరమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.



మోపర్రులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



బాపట్లలో పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

కరోనాపై అధికారులు అప్రమత్తం కావాలి

● జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా



స్థాయి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా

గుంటూరు సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కరోనా కేసులు ప్రబల కుండా వైద్య, ఆరోగ్య శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆదేశించారు. శని వారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాలు ఒకటి నుండి ఏడు సమావేశాలు జడ్పీ కా ర్యాలయంలో జరిగాయి. 1, 4, 7 స్థాయి సంఘ సమావేశాలకు చైర్‌ప ర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహిం చారు. మూడవ స్థాయి సంఘ సమావేశానికి దుర్గి జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద, ఐదవ స్థాయి సంఘ సమావేశానికి తెనాలి జడ్పీటీసీ సభ్యు రాలు పిల్లి ఉమా ప్రణతి, ఆరవ స్థాయి సంఘ స మావే శానికి వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్య క్షత వహించారు. మూడవ స్థాయి సంఘ సమా వేశానికి ముందుగా వైస్ చైర్మన్ నర్సిరెడ్డి అధ్యక్షత వహిస్తారని అజెండాలో పేర్కొనగా.. ఆయన గైర్హాజ రుతో దుర్గి జడ్పీటీసీ యలమంద సమావేశానికి అ ధ్యక్షత వహించారు. ఆయా సమావేశాల్లో గ్రామాల్లో నెలకున్న పారిశుధ్యం, డ్రెయినేజీ, సీజనల్ వ్యాధులు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, జల వనరులు, వ్యవసాయం, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలను జ డ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన దృ ష్టికి తీసుకురావాలని చెప్పారు. కాకుమానులో బాలి కల వసతి గృహానికి ప్రహరీ సమస్య, అధికారులు ప్రొటోకాల్ ఉల్లంఘన తదితర అంశాలను జడ్పీటీసీ సభ్యులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా వాటిని పరి ష్కరిస్తామన్నారు. వివిధ పనులకు నిధుల విడు దలపై చర్చించారు. 6వ స్థాయి సంఘ సమావే శం లో వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ సాంఘిక సం క్షేమం, ట్రైబల్, బీసీ, మైనారిటీ సంక్షేమం, కార్పొ రేష న్లు, డీఆర్డీఏ, వెలుగు తదితర శాఖల అంశాల గురిం చి అడిగి తెలుసుకున్నారు. వట్టిచెరుకూరు బీసీ హాస్ట ల్ విద్యార్థి చెరువులో పడి చనిపోయిన ఘటనలో హాస్టల్ వార్డెన్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసిందని బీసీ సంక్షేమ అధికారి సభ్యులు అడిగిన ప్రశ్నకు స మాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ కృష్ణ, గుంటూరు, బాప ట్ల, పల్నాడు జిల్లాల అధికారులు పాల్గొ న్నారు. రెండవ స్థాయి సంఘ సమావేశం కోరం లేక వా యిదా పడింది. మిగిలినవి యథావిధిగా జరిగాయి.

పింఛన్ల పంపిణీలో ఏపీ టాప్ : యరపతినేని


పిడుగురాళ్లలో పింఛన్ నగదు అందిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): సామాజిక పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ టాప్‌లో ఉందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పిడుగురాళ్ల పట్టణం, తుమ్మలచెరువు గ్రామం లో పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేనితో పాటు టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో పింఛన్‌దారుల ఉసురే జగన్‌కు తగిలిందన్నారు. ఎక్కడో కూర్చొని వీడియోలు రిలీజ్ చేసే వారికి. తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో టిడ్కో గృహాలు, ఆర్‌ఓబీ, మున్సిపల్ కార్యాలయం, బైపాస్ ప్రాజెక్టు పూర్తి చేయలేదు కానీ, నరసంరావుపేటలో ప్రాజెక్టు మాత్రం కాసు పూర్తి చేసుకున్నారని విమర్శించారు. జరిగిన ఎన్నికల్లో గురజాలలో ఎవరు ఓడినా రాజకీయ సన్యాసం చేస్తామని ప్రకటించ డం జరిగిందని, ఓడిన కాసు మహేష్‌రెడ్డి ఆ మాటకు కట్టుబడి ఉన్నట్టా.. లేనట్టా.. అనేది స్పష్టం చేయాలన్నారు. తప్పు చేసిన వైసీపీ కార్యకర్తలను పోలీసులు తీసుకొస్తుంటే రంకెలేస్తున్నారని, ఆడబిడ్డలపై అసత్య పోస్టులు పెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో జగ న్ ఓడిపోయి మంచి జరిగిందని, చంద్రబాబు పాలనపై ప్రజలు నమ్మ కంతో ఉండ బట్టే ఈరోజు సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతున్నాయ న్నారు. చంద్రబాబు అధికారంలోకి రాకుంటే రాష్ట్రం రావణకాష్టంలా తయారై ఉండేదని, ఆ పార్టీలో ఉన్న తనకే యావగింపు పుట్టి బయ టకు రావడం జరిగిందన్నారు. తుమ్మలచెరువు సమీపంలో ఉపాధి ప నులకు హాజరైన శ్రామికులు ఎమ్మెల్యే యరపతినేని, జంగా కృష్ణమూ ర్తిలను కలిశారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమా ల్లో తహసీల్దార్ మధుబాబు, ఎంపీడీఓ రామచంద్రరావు, కమిషనర్ పి.శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ తురకావీరస్వామి, కనిగిరి శ్రీను పాల్గొన్నారు.

కాల్వలకు కాసులు

(5వ పేజీ తరువాయి)

సమాయత్తమవుతున్నారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో కాల్వల మ రమ్మతులు చేపట్టనున్నారు. కాల్వల బాగుకు ప్రభు త్వం నడుంకట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వ పరిధిలో అధ్వా నంగా ఉన్న మేజర్లు, మైనర్లు, సబ్ మైనర్ కాల్వల చివరి భూములకు పూర్తిస్థాయిలో సాగు నీరందించే లక్ష్యం తో పనులు చేపట్టనున్నారు. విత్తనాలు విత్తుకునే స మయం అసన్నమయ్యేలోగా కాల్వల్లో పూడికతీతతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అత్యవసర మరమ్మ తులు చేపట్టి పూర్తి చేసేందుకు అధికార యంత్రాం గం, సాగునీటి సంఘాలు సమాయత్తమయ్యాయి. నీటి సంఘాలు పనులు చేసేందుకు ముందుకు రాని పక్షంలో అటువంటి చోట్ల రూ.10 లక్షల విలువైన ప నులకు స్వల్పకాలిక టెండర్లు నిర్వహించాలని ప్రభు త్వం ఆదేశాలు జారీ చేసింది. యుద్ధప్రాతిపదికన కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టాలని కూడా కమిషనర్ సూచించారు. రుతు పవనాలు విస్తరిం చిన నేపథ్యంలో పనులకు ఆటంకం ఏర్పడే పరిస్థి తులు ఉన్నాయి. అయితే ఇప్పటికే గుంటూరు, ప ల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో కొన్ని కాల్వల పనులు ముందస్తుగా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో శనివారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి.

పనులు వేగవంతం

డెల్టా పరిధిలో కాల్వల మరమ్మతులకు ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చి ఉండటంతో నీటి సంఘా ల ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతు న్నాయి. బాపట్ల కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వే గేశన నరేంద్రవర్మ అధికారుల బృందంతో కలిసి ఆ యా పనులను పరిశీలించి అధికారులకు పలు సూ చనలు కూడా చేశారు. రూ.10 లక్షల లోపు పనుల ను నామినేషన్ పద్ధతిన చేపట్టే అవకాశం కల్పిం చడంతో నీటి సంఘాలు పనులకు శ్రీకారం చుట్టా యి. ఎక్స్‌కవేటర్లతో పీటీ ఛానల్, న్యూ ముత్తాయపా లెం, లంక, తుమ్మలశాఖ, అడవిబ్రాంచ్ తదితర కా ల్వల మరమ్మతులు జరుగుతున్నాయి. ఇరిగేషన్, డ్రెయినేజి పరిధిలో 109 పనులను రూ.3.01 కోట్లతో చేస్తున్నారు.

సంగం డెయిరీలో నైజీరియా బృందం


నైజీరియా జిగావా రాష్ట్ర గవర్నర్ మల్లం ఉమర్‌కు స్వాగతం పలుకుతున్న సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): సంగం డెయిరి ఉత్పత్తులను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో నైజీరియాలో దిగుమతి చేసుకోవాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నైజీరియాలోని జిగావా రాష్ట్ర గవర్నర్ మల్లం ఉమర్ ఏ నమాడీ తెలిపారు. శనివారం వడ్లమూడి సంగం డెయిరీని నైజీరియా జిగావా రాష్ట్ర ప్రతినిధి బృందం సందర్శించింది. గవర్నర్ మల్లం ఉమర్ నేతృత్వంలో వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఏర్పరుచుకోవడంలో భాగంగా సంగం డెయిరిని సందర్శించారు. ఈ సందర్భంగా మల్లం ఉమర్ బృందానికి చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఘన స్వాగతం పలికారు. డెయిరీలోని మార్కెటింగ్, సేల్స్, ప్రాసెసింగ్ యూనిట్‌లను నైజీరియా బృందం పరిశీలించింది. కాకాణి వెంకటరత్నం పశుదాణా కర్మాగారాన్ని సందర్శించారు. మేలైన పశు జాతి వృద్ధి, కృత్రిమ గర్భాధారణ కేంద్రాల స్థాపన తదితర అంశాలపై డెయిరి అధికారులు వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మల్లం ఉమర్ మాట్లాడుతూ నైజీరియాలోని జిగావా రాష్ట్రాన్ని వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రపంచ ఉత్తమ పద్ధతుల్లో అభివృద్ధి చెయడానికి సంగం డెయిరీని ఎంచుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిగావా రాష్ట్ర ప్రతినిధులు సైఫుల్లాహి ఉమర్, అవువాలు షోహూ, డాక్టర్ సులైమాన్ రుఫాయి, డాక్టర్ సలీమ అబ్దుల్లా హీ, అలియా ఇనువా, నాసిరు అహ్మద్, మహ్మద్ దన్యారో, సంగం డెయిరీ ఎండీ గోపాలకృష్ణన్ పాల్గొన్నారు.

చట్టం నుంచి తప్పించుకోలేరు

● కోవర్టులతో అప్రమత్తంగా ఉండాలి ● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి


విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, మే 31 (ఆంధ్రజ్యోతి): గుండ్లపాడు గ్రామంలో జంట హత్యలను ప్రేరేపించేలా వ్యవహరించిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి శిక్ష తప్పదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు. శనివారం పాలువాయి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది నుంచి ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో రాజకీయ కక్షలు రెచ్చగొట్టి.. పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. అందులో భాగంగానే టీడీపీకి చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావును అత్యంత కిరాతకంగా హత్య చేయించి, తమకేమి తెలియదన్నట్లుగా నటిస్తున్నారని దుయ్యబట్టారు. టీడీపీలోకి కోవర్టులను పంపించి నేతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించుకుని ఈ దారుణాలకు ఒడిగొట్టారని ఎమ్మెల్యే ఆరోపించారు. తమ మంచితనాన్ని అలుసుగా తీసుకుని అరాచకానికి పాల్పడితే చూస్తు ఊరుకోబోమని హెచ్చరించారు. కడపలో నిర్వహించిన మహానాడు అటు కార్యకర్తలు ఇటు నేతల్లో జోష్ నింపిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకుని పెట్టుబడి సాయం పొందాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు అబ్బిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుమంత్‌రెడ్డి, బీసీ నేత ప్రభురాజు యాదవ్, పంగులూరి పుల్లయ్య, రాయపరెడ్డి, శౌర్‌రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి తదితరులున్నారు.

సోనూసూద్‌కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆహ్వానం

❖ ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలపై ప్రజెంటేషన్


ప్రముఖ నటుడు సోనూసూద్ తో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే31 (ఆంధ్రజ్యోతి): నటనతోనే కాకుండా సేవాకార్యక్రమాలతోనూ నటుడు సోనూసూద్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్లో నటుడు సోనూసూద్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశ మయ్యారు. చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సోనూసూద్‌కి వివరించారు. పట్టణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం గురించి తెలిపారు. వేలాది మందికి నేత్ర వైద్య సేవలు అందించడంపై సోనూసూద్ సంతోషం వ్యక్తంచేసి, ప్రత్తిపాటిని అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రత్తిపాటి ప్రజంటేషన్ ద్వారా సోనూసూద్‌కి వివరించారు. దీంతో వీలుచూసుకొని చిలకలూరిపేటకు రావాలన్న ప్రత్తిపాటి విజ్ఞప్తికి సోనూసూద్ సానుకూలంగా స్పందించారు. మంచి కార్యక్రమం చేపట్టి, తనకు తెలియజేస్తే తప్పకుండా వస్తానని సోనూసూద్ ప్రత్తిపాటికి హామీ ఇచ్చారు.

ఎస్పీ స్థాయి అధికారికి.. జంట హత్యల కేసు విచారణ

మాచర్లటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): సంచలనం రేకెత్తించిన పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసు విచారణ ఉన్నతాధికారుల చేతుల్లోకి వెళ్లింది. హత్యలు జరిగిన వెంటనే సీఐ స్థాయి అధికారితో విచారణ జరపాలని ఉన్నతాధికారులు భావించారు. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో ఉన్నతాధికారులు పునరాలోచనలో పడ్డారు. ఈ కేసును ఎస్పీ స్థాయి అధికారికి బాధ్యతలు కల్పించి, మానిటరింగ్ ఐజీ స్థాయి అధికారికి అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం. ముగ్గురు సీఐలు, ముగ్గురు ఎస్ఐలతో ఏర్పాటు చేసిన బృందాలు విచారణ ముమ్మరం చేశాయి. సోమవారం లేదా మంగళవారం నాటికి కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. నిందితులతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తులు, సెల్‌ఫోన్ కాల్ లిస్ట్, నగదు లావాదేవీలు, కుట్ర కోణం, సూత్రధారులు ఇలా అన్ని అంశాల్లో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

రేపటి నుంచి మణిపాల్‌లో వాస్కులర్ ఉచిత ఓపీడీ సేవలు

తాడేపల్లి టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పరిధిలోని మణిపాల్ హాస్పిటల్‌లో వాస్క్యులర్ సంబంధిత వ్యాధుల కోసం ఉచిత ఓపీడీ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు హాస్పిటల్ ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ నందన్ వేమూరి (కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్) జూన్ 2 నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత ఓపీడీ కన్సల్టేషన్ సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. వాస్క్యులర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి నిపుణుల ద్వారా వైద్య సలహా అందించ డాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రద్దీని నివారించేందుకు ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. వెరికోస్ వెయిన్స్, మానని గాయాలు, డయాలసిస్ యాక్సిస్ సమస్యలు, కాళ్ల నొప్పులు, తిమ్మిరి సమస్యలు, కాళ్ల రంగు మారడం వంటి సమస్యలను పరీక్షిస్తారని పేర్కొన్నారు. అపాయింట్‌మెంట్ కోసం 93929 11288 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

జడ్పీ ఉద్యోగులకు రేపు కౌన్సెలింగ్

గుంటూరు సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఉద్యో గులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహిం చనున్నట్లు సీఈఓ జ్యోతి బసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 222 పోస్టులకు 198 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల అర్హతలు, నిబంధనలు ఆధారంగా బదిలీల ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మే 31 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 512.40 అడుగులు ఉంది. ఇది 135.78 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 5598 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ 450 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 6048 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.

తరగతి మారదా?

(5వ పేజీ తరువాయి)

వరండాలు, చెట్ల కింద చదువులు తప్పవని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. పునః ప్రారంభానికి గడువు ముంచుకొస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ఇప్పటికీ గత వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన నాడు నేడు పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదట్లో కొద్దిరోజులు పనుల్లో వేగం పెరిగినా అది మూణ్ణాళ్ల ముచ్చటగానే మారింది. దీంతో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా తరగతి గదులు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో రెండు విడతల్లో నాడు నేడు పనులు అనేక పాఠశాలల్లో అసంపూర్తిగానే ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.1000 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టారు. అయితే పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. ఇప్పటికీ వందల సంఖ్యలో పాఠశాలల్లో అసంపూర్తి గదులు నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. పూర్తయిన భవనాలకు ప్లాస్టింగ్, విద్యుత్ కనెక్షన్లు, ఫ్లోరింగ్, ప్లంబింగ్ తదితర పనులు కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో బోధన ఎలా చేయాలో అర్థం కాక ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయా పనులపై పర్యవేక్షణ లేకుండా పోయింది. గుంటూరు నగరంలోనే దాదాపు పది పాఠశాలల్లో నిర్మాణాలు పూర్తి కాలేదంటే మారుమూల ప్రాంతాల్లో పాఠశాలల్లో పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

విపత్తు నిర్వహణపై ప్రణాళికలు రూపొందించాలి

● అధికారులను ఆదేశించిన కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : విపత్తు నిర్వాహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ శనివారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం స్థానిక అధికారులతో కలెక్టర్ సమావేశమై పలు సూచనలు చేశారు. గ్రామస్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలో 6 మండలాలలో 31 సముద్రతీర ప్రాంతాలు ఉన్నాయన్నారు. 83 ఆవాస ప్రాంతాలలో ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. ఆకస్మికంగా 20ఎంఎం వర్షం కురిస్తే దిగువ ప్రాంతాలలో తీసుకోవాల్సిన సహాయక చర్యలపై పలుసూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారిని గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు ముందస్తుగానే నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. విపత్తు నిర్వాహణపై అధికార ప్రణాళికలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై కలెక్టర్ వివరించారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పంట కాల్వలు, చప్టాలు, చెక్‌డ్యామ్‌లు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. కాల్వలు, చెరువు కట్టలు బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి బలోపేతం చేయటానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికంగా వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతాలలోని మురికి కాల్వలలోని మురుగు రహదార్లపై పొర్లిపారే అవకాశం ఉన్నందున ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగీ వంటి వ్యాధులు సోకకుండా ముందుగానే నివారణకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, ఉపకలెక్టర్ లవన్న, పర్యవేక్షకులు షేక్ షఫీ, కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

పిట్టలవానిపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని గోకరాజుపాలెం గ్రామంలో ఉన్న శ్రీబండ్లమ్మతల్లి కొలుపుల మహోత్సవాలలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీ బండ్లమ్మఅమ్మవారికి నిర్వాహకులు, గ్రామపెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు గోకరాజు శ్రీధర్ వర్మ, రామకృష్ణ, నిర్వాహకులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితరులు

దేవాలయాల భూములకు కౌలు వేలం

కర్లపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ఉన్న శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించిన య.4-50సెంట్ల మెట్ట భూమికి 29వ తేదీన కౌలు బహిరంగవేలం పాట నిర్వహించగా సంవత్సరానికి రూ.36,500లకు పాట పాడుకున్నారని ఆలయ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహదేవస్థానానికి సంబంధించిన య.18-89 సెంట్ల మాగాణికి సంవత్సరానికి రూ.1,46,600లకు పాడుకున్నారు. శ్రీకాశీవిశేశ్వస్వర స్వామి దేవస్థానానికి సంబంధించి య.18-97సెంట్ల మాగాణి భూమికి సంవత్సరానికి రూ.5,73,500లకు, శ్రీపుట్లలమ్మ అమ్మ దేవస్థానానికి సంబంధించిన య-4-80 సెంట్ల భూమిని బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించగా సంవత్సరానికి రూ.1,30,00లకు రైతులు పాడుకున్నారని ఆయన చెప్పారు.

ఏఎస్పీ విఠలేశ్వర్ సేవలు అభినందనీయం : ఎస్పీ

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : పోలీసుశాఖలో నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ సేవలు అభినందనీయమని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన అడిషనల్ ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు సభ శనివారం గౌతమ్ గ్రాండ్ ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని అడిషనల్ ఎస్పీ దంపతులను ఘనంగా సన్మానించి మెమోంటోతో సత్కరించారు. అదేవిధంగా ఏఆర్ ఎస్సై బి.ప్రభాకరరావు కూడా ఉద్యోగ విరమణ చేయటంతో వారి దంపతులను కూడా ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ అనుభవం ఉన్న విఠలేశ్వర్ ఉద్యోగ విరమణ చేయటం తీరనిలోటు అన్నారు. అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మాట్లాడుతూ నిత్యం సవాల్‌తో కుడుకున్న పోలీసు ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ఒత్తిడి తగ్గించుకోవాలన్నారు. బాపట్ల, రేపల్లె, చీరాల డీఎస్పీలు, ట్రైనీ డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు పాల్గొని ఉద్యోగవిరమణ చేసిన వారిని ఘనంగా సత్కరించి సన్మానించి వారి సేవలను కొనియాడారు.



ఏఎస్పీ టీపీ విఠలేశ్వర్ దంపతులను సన్మానించి మెమోంటోతో సత్కరిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి తదితరులు

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన శోభారాణి

రేపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి ఎంపీడీవో శోభారాణి అని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ముప్పనేని శోభారాణి పదవీవిరమణ సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు రేపల్లె ఎంపీడీవోగా విధులు నిర్వహించి మంచి గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు డీఎల్‌డీవో పద్మ, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు

యోగాసనాలు పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి

పిట్టలవానిపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) : 11వ అంతర్జాతీయ యోగా శిక్షణలో భాగంగా మండలంలో మూడో రోజు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగాసనాల కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఏఎలీషాబాబు పరిశీలించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమాలను యోగా ట్రైనర్లు వారికి శిక్షణ అందజేస్తున్నారని వారు పేర్కొన్నారు.

చెరువును తలపిస్తున్న అక్రమ లేఅవుట్లు

● పరిసర ప్రాంత ప్రజల ఇక్కట్లు

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : వారం రోజులుగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు కారణంగా కురుస్తున్న వర్షాలతో అక్రమ లేఅవుట్‌లు కాస్త నీటితో నిండి చెరువును తలపిస్తున్నాయి. నిలిచిన నీటిని బయటకు పంపించటంలో ఎప్పటిలాగే అధికారులు విఫలమౌతున్నారు. అధిక వర్షాల సమయంలో డ్రైనేజి ద్వారా నిలిచిన నీటిని పంపే ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికారులు ప్రస్తుతం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఫలితంగా మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీలోని అక్రమలేఅవుట్‌లో వరదల సమయంలో నిలిచిన నీరు ఇంకిపోక ముందే మరలా వర్షాలు వచ్చి నీరు నిలిచింది. నిలిచిన నీటితో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతున్నది. మున్సిపల్ అధికారులు కనీసం ఆయిల్ బాల్స్ వేయకపోగా కనీసం శానిటేషన్ పనులు కూడా చేయటం లేదు. దీనివల్ల దుర్గంధ పూరితమైన ఈప్రాంతంలో పందులు స్వైరవిహారం చేయటం పరిపాటిగా మారింది. దీనివల్ల అంటువ్యాధులు ఎక్కడ వ్యాపిస్తాయోనని చుట్టు పక్కల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని నిలిచిన నీటిని బయటకు పంపించే ఏర్పాటు చేయటంతోపాటు శానిటేషన్ పనులు ముమ్మరం చేసి ప్రజలు వ్యాధుల భారీన పడకుండా చూడాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు.



బాపట్ల మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో చెరువుగా మారిన అక్రమ లేఅవుట్

బాపట్లలో 34.6 మీ.మీ వర్షపాతం నమోదు

నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. బాపట్లలో 34.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా కర్లపాలెం మండలంలో 36.2 మిల్లీమీటర్లు, పిట్టలవానిపాలెంలో 32.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం వల్ల రోడ్లపై గుంతలలో నీరు నిలిచి రాకపోకలకు విఘాతం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలలో వర్షపునీరు నిలిచింది.



చిల్లరగొల్లపాలెంలో లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రతిష్ఠాత్మకంగా పెన్షన్లు పంపిణీ : కలెక్టర్

ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పెన్షన్లు పంపిణి చేస్తున్నట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పట్టణంలోని 9వవార్డు చిల్లర గొల్లపాలెంలో శనివారం అధికారులతో కలిసి ఆయన లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణి చేశారు. జూన్ 1వ తేదీ ఆదివారం రావటం వల్ల ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పెన్షన్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈ ఎస్ఎస్ కృష్ణారెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

కొండుభొట్లపాలెం గ్రామంలో...

పేదల సంక్షేమం కోరే ప్రభుత్వంలో ఒకరోజు ముందుగానే పెన్షన్‌లు అందిస్తున్నట్లు టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ తెలిపారు. మండలంలోని కొండుభొట్లపాలెంలో శనివారం పార్టీ శ్రేణులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆమె ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. జూన్ 1వ తేదీన ఆదివారం కావటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఈ విధంగా ముందుగా పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పారు. టీడీపీ నాయకులు పల్లం జీవన్, లూదియా, సర్వేయర్ నాని, జయమ్మ, జి.వెంకటేష్ పాల్గొన్నారు.

కర్లపాలెం మండలంలో...

కర్లపాలెం మే 31 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం ఎట్రవారిపాలెం పంచాయతీలో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను శనివారం గ్రామసర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, రామలింగం శ్రీనివాసరెడ్డి, తాడిశెట్టి రాజేంద్రప్రసాద్, శవనం శివరామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నల్లమోతువారిపాలెం గ్రామంలోని వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను టీడీపీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జి మాడా శ్రీనివాసరావు, పార్టీ నాయకులతో కలిసి శనివారం పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మునిపల్లి చిన్న, జనసేన పార్టీ నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు బీసాబత్తుని నాగాంజనేయులు, నాయకులు తాండ్ర వెంకటేశ్వరరావు, జిల్లపేగు, మరియదాస్ పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం మండలంలో...

పిట్టలవానిపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను మండలంలోని 14 గ్రామపంచాయతీలకు చెందిన పెన్షన్‌దారులకు నూటికి నూరుశాతం పంపిణీ చేసినట్లు మండల ప్రత్యేకాధికారి, బాపట్ల డీఎల్‌డీవో విజయలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఏ.ఏలీషాబాబు సంయుక్తంగా తెలిపారు. కార్యక్రమంలో మండల, గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అన్ని కష్టాలే : మేరుగ

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : కూటమి పాలనలో అన్నివర్గాల ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 4వ తేదీన చేపట్టనున్న వెన్నుపోటు దినోత్సవం పోస్టర్‌లను వైసీపీ కార్యాలయంలో శనివారం పార్టీశ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేకపోయారన్నారు. వైసీపీ పట్టణ, మండలాధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, ఏడుకొండలురెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గవిని కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు జోగి రాజా, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, వడ్డిముక్కల డేవిడ్, పి.ప్రసాద్, సముద్రాలు గౌడ్, యోహోషువా, అంకమ్మరావు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్‌తో విద్యార్థుల పెంపుదలకు కృషి

● ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి



లంక గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది

వేమూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : వేమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ గాయత్రి తెలిపారు. సిబ్బంది ద్వారా వేమూరు, పెనుమర్రు, కొల్లూరు, దోనేపూడి, కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాలలో పర్యటించడం జరిగిందన్నారు. 2వ తేదీ నుంచి కళాశాల ప్రారంభమవుతుందని అదే రోజు నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంతో పాటు కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్‌తో పాటు సిలబస్ మారిన టెక్ట్‌బుక్స్‌ను కూడా అందించేందుకు ముందస్తుగానే చర్యలు చేపట్టామన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు 56 మంది ఉండగా డ్రైవ్ ద్వారా ఫస్ట్ ఇయర్‌లో 50 మంది విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రుల అమోదాన్ని తెలియజేశారన్నారు. ఇప్పటికే 26 మంది విద్యార్థులు కొత్తగా దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వడం జరిగిందన్నారు.

భూమి సర్వే చేసి న్యాయం చేయండి

భట్టిప్రోలు (కొల్లూరు), మే 31 (ఆంధ్రజ్యోతి : దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా భూమి రీ సర్వే చేయడం లేదని మండల పరిధిలోని గొరికపూడి గ్రామానికి చెందిన యడ్ల కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. భట్టిప్రోలులో శనివారం ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో భూములు రీసర్వే చేసి సరిహద్దు రాళ్లు వేశారన్నారు. సర్వే జరిగిన కొంత కాలానికి పశ్చిమ సరిహద్దులో ఉన్న రాయి దుండుగులు తొలగించడం జరిగిందని, ఐదు నెలల క్రితం సర్వే చేసిన భూముల విషయంలో సమస్యలు ఉంటే రీసర్వే చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రీసర్వే చేయలేదన్నారు. వేసవి ముగిసి ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయం వస్తుందని, అధికారులు తమ సమస్యపై స్పందించి రీసర్వే చేసి తగిన న్యాయం చేయాలని పత్రికముఖంగా కోరారు.

హై ఓల్టేజ్‌తో వినియోగదారులు ఇక్కట్లు

అమృతలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం అమృతలూరులోని ఒకటవ నెంబరు ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్ హై ఓల్టేజ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. మూడు రోజుల క్రితం గ్రామంలో రాత్రి వేళ హై ఓల్టేజ్ రావడంతో ఫ్యాన్‌లు, లైట్లు కాలిపోయాయని, తిరిగి గత రాత్రి కూడా అధిక ఓల్టేజ్ రావడం జరిగిందని దీంతో టీవీలు, ఫ్యాన్‌లు, ఫ్రిజ్‌లు, లైట్లు దెబ్బతిన్నాయని విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంటనే తమ సమస్య పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చేకూరి శ్రీనివాసరావు, మైనేని రత్నప్రసాద్, నార్ల శివకృష్ణ, వి.శివశంకర్, ఉన్నారు.

మహాసాధ్వి అహల్యబాయి జయంతి వేడుకలు

భట్టిప్రోలు (కొల్లూరు), మే 31 (ఆంధ్రజ్యోతి : మహాసాధ్వి అహల్యబాయి హోల్కర్ జయంతిని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు అద్దేపల్లిలో శనివారం ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ప్రముఖ్ బూర్లె అరుణకుమారి మాట్లాడుతూ, అహల్యబాయి మరాఠలోని మాల్వా సామ్రాజ్య హోల్కర్ వంశానికి చెందిన మహారాణి అని, భర్త మరణానంతరం సతీసహగమనాన్ని విడనాడి సింహాసనాన్ని అధిష్టించారన్నారు. మహ్మదీయుల దాడుల్లో శిథిలమైన అన్ని క్షేత్రాలు, ఆలయాలను ఆమె పునరుద్ధరించడంతో పాటు పవిత్ర పుణ్య క్షేత్రాల్లో ధర్మశాలలు నిర్మించారన్నారు. భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పడంతో పాటు ఇండోర్‌లోని విమానాశ్రయానికి ఆమె పేరు పెట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జె.హేమశంకరరావు, సభ్యులు పి.సుభాషిణి, శ్రీలక్ష్మి, పద్మావతి, కృష్ణకుమారి, మాధవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి కొరవడిన చిత్తశుద్ధి

● బదిలీ అయిన అధికారి, ఉద్యోగవిరమణ చేసిన అధికారుల పేర్లతోనే బోర్డు ● అయిదు నెలలుగా ఇదే తంతు



బోర్డుపై బదిలీ అయిన కార్యదర్శి పేరు, ఉద్యోగవిరమణ చేసిన ప్రత్యేకాధికారి పేరు

బాపట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామ సచివాలయ సిబ్బందికి చిత్తశుద్ధి కొరవడింది. సూర్యలంక ప్రధాన రహదారి పక్కనే ముత్తాయపాలెం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన బోర్డుపై కార్యదర్శి పేరు కె.ఝాన్సీరాణి, ప్రత్యేకాధికారి పేరు పీడీఎస్ శరత్‌బాబు అని ఉన్నాయి. అయితే ఇక్కడ కార్యదర్శిగా కరీముల్లా, ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో బాబురావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 5 నెలలు క్రితం ఈవోపీఆర్డీగా పనిచేసిన పీడీఎస్ శరత్‌బాబు ఇక్కడ ప్రత్యేకాధికారిగా పని చేశారు. ఆయన ఉద్యోగవిరమణ అయినప్పటికి బోర్డుపై పేరు మార్చలేదు. అదేవిధంగా మూడునెలలు క్రితం కార్యదర్శి ఝాన్సీరాణి బదిలీపై వెళ్ళారు. అయినప్పటికి బోర్డుపై ఆమె పేరే ఉంది. ఈవిధంగా బోర్డు పేర్లు కూడా మార్చకపోవటంతో చూసిన ప్రతి ఒక్కరు ఇంకా వీరే విధులలో ఉన్నారనుకుంటున్నారు. మరికొందరు బదిలీ అయిన, ఉద్యోగ విరమణ చేసిన పేర్లు ఇలాగే ఉంచుతారా అని ప్రశ్నిస్తున్నారు. అయినప్పటికి సిబ్బందికి మాత్రం పేర్లు మార్చే విషయంలో చిత్తశుద్ధి లేకుండా పోయింది.

ఇదిలా ఉండగా నిత్యం పర్యాటకులు, భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే సూర్యలంక ప్రధానరోడ్డు పక్కనే ముత్తాయపాలెం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేయటమే కాకుండా పక్కనే రోడ్డు పొడవున చెత్తచెదారం, వ్యర్థాలు గ్రామంలో సేకరించింది మొత్తం తీసుకొచ్చి ఇక్కడ వేస్తున్నారు. దీనివల్ల ఈరోడ్డుపై వెళ్ళే ప్రతి ఒక్కరు ఇక్కడ ఉన్న దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెత్తను రీసైక్లింగ్ చేయకుండా గుట్టలుగా వేయటం వల్ల దుర్వాసన రావటంతోపాటు ఎక్కడ వ్యాధులు వ్యాపిస్తాయోనని ఆప్రాంత ప్రజలు భయపడుతున్నారు. సంబంధితఅధికారులు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



సూర్యలంక ప్రధాన రహదారి పక్కనే ముత్తాయపాలెంలో వరుసగా పోసిన వ్యర్థాలు

కోవిడ్‌పై ప్రజలు ఆందోళన చెందవద్దు

● ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జరీనా పర్వీన్



డాక్టర్ జరీనా పర్వీన్

వేమూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : కోవిడ్ 19పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రస్తుతం ఓమిక్రాన్ రూపంలో జెఎన్-1 వేరియంట్ కొనసాగుతున్నదని వేమూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జరీనా పర్వీన్ అన్నారు. ఆమె శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్త వేరియంట్ వల్ల ఎలాంటి ప్రమాదం లేదన్నారు. జలుబు, జ్వరం, దగ్గు, వాసన కోల్పోవడం ఊపిరి ఆడకపోవడం, చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సిటీ స్కాన్ తీయించుకోవాలన్నారు. వాటి ఫలితాలను గుర్తించి వ్యాధి నిర్ధారణ బట్టి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ రాకుండా మాస్కులు ధరిస్తూ శానిటైజ్ వాడటం, గుంపులుగా చేరకుండా ఉండటం లాంటి జాగ్రత్తలు అవసరమన్నారు. ఎవరికైనా వ్యాధి సోకినట్లు గుర్తిస్తే ఏడు నుంచి పది రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉంచి నియంత్రించుకోవచ్చన్నారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కోసం 30బి టైపు సిలిండర్లను సిద్ధం చేశామన్నారు. 20 నుంచి 30 మందికి ఆక్సిజన్ ఇవ్వడానికి ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రత్యేకంగా బెడ్లు ఏర్పాటు చేశామన్నారు. దీనిపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తూ వారి ద్వారా గ్రామాల్లో కోవిడ్ 19పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు భయపడకుండా జాగ్రత్తలు వహించడం ముఖ్యమన్నారు.

నేటి నుంచి రేషన్ దుకాణాల్లో నిత్యావసరాలు పంపిణీ

భట్టిప్రోలు, కొల్లూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : జూన్ 1వ తేదీ నుంచి ప్రభుత్వం రేషన్ దుకాణాల్లోనే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు భట్టిప్రోలు, కొల్లూరు తహసీల్దార్లు ఎం.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆదివారం రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగుల జాబితాలు రేషన్ షాపుల వారీగా సిద్ధం చేయడం జరిగిందన్నారు. వారికి 1 నుంచి 5వ తేదీలోగా నిత్యవసర సరుకులను రేషన్ డీలర్లు ఇంటికి తీసుకువెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ దుకాణాల్లో అవినీతి, అక్రమాలు జరగకుండా ప్రభుత్వం సరికొత్తగా యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు.

రేషన్ దుకాణాలు పునః ప్రారంభం : మైనేని

జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరుకులు పునఃప్రారంభిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అన్నారు. కొల్లూరులో ఉదయం పలు దుకాణాల్లో రేషన్ పంపిణీ పునఃప్రారంభ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మైనేని కోరారు.

షాపుల ద్వారానే రేషన్ : తహసీల్దార్

పిట్టలవానిపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) : రేషన్ డీలర్ షాపుల ద్వారానే బియ్యం, నిత్యావసర సరుకులు వినియోగదారులకు జూన్ 1వ తేదీ నుంచి అందించటం జరుగుతుందని పిట్టలవానిపాలెం మండల తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొలుత మండలంలోని ఖాజీపాలెం, సచివాలయం పరిధిలో గల రేషన్ షాపును ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రారంభిస్తారని తహసీల్దార్ చెప్పారు.

సాగునీటి కాల్వల మరమ్మతులు ప్రారంభం

● డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సుబ్బారావు

వేమూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో సాగునీటి కాల్వల మరమ్మతులు చేపట్టక రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అనేక సమస్యలను ఎదుర్కొవలసి వచ్చిందని, కూటమి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి కాల్వల మరమ్మతు పనులను ప్రారంభించడం జరుగుతుందని వేమూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దండే వెంకటసుబ్బారావు అన్నారు. ఆయన శనివారం మండలంలోని చావలిలో సాగునీటి కాల్వ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎనిమిది సంఘాల పరిధిలో పూడికల తీతతో పాటుగా తూటికాడ తొలగింపు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. నీటి పారుదల శాఖ ఏఈ మాట్లాడుతూ, వేమూరు-1, వేమూరు-2, పెనుమర్రు, పెరవలి సంఘాల పరిధిలోని 11 పనులకు గాను రూ.46 లక్షలు కేటాయింపు జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ ద్వారా కొల్లిపర ఛానల్ కింద కొల్లిపర నుంచి చక్రాయపాలెం వరకు ప్రత్యేకంగా రెండు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, నీటి పారుదల శాఖ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



చావలిలో సాగునీటి కాల్వల మరమ్మతులు ప్రారంభిస్తున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సుబ్బారావు

విశ్వకర్మయోజన కిట్లు పంపిణీ

రేపల్లె, మే 31(ఆంధ్రజ్యోతి) : పేద, మధ్య తరగతి కుటుంబాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఇటు కేంద్రంలో అటు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పిన్ని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని పెద్ద పోస్టాఫీసు వద్ద ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకం కింద ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఫిషింగ్ నెట్స్ బిస్కెట్ల తయారీ, పూల డెకరేషన్, కూలింగ్ బాక్స్ మొదలగు కిట్లను 40 మందికి పంపిణీ చేయటం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం లక్షలాది, కోట్లాది రూపాయలు విడుదల చేసి అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటస్వామి, వి.నారాయణ, డి.అభిలాష్, డి.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు పిన్నిసాంబశివరావు

యోగసాధనతో ఆరోగ్యం మెరుగుపర్చుకోవాలి

చెరుకుపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని సచివాలయాలలో మే 31వతేదీ నుంచి యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు యోగా క్లాసులు మండల, గ్రామస్థాయిలో జరుగుతాయని, ప్రజలు అందరూ కూడా పాల్గొని యోగాపై అవగాహన పెంచుకుని యోగసాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో యోగాక్లాసుల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 31వ తేదీన ప్రారంభమైన యోగా క్లాసులు అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీ వరకు జరుగుతాయన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి హాజరుకావడానికి ఆసక్తిగలవారు ఆన్‌లైన్ ద్వారా లేదా సచివాలయ సిబ్బంది ద్వారా రిజిష్టర్ చేసుకోవచ్చన్నారు.

మూడో రోజుకు చేరుకున్న యోగా శిక్షణ

కర్లపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం పీకేఆర్ ఎస్టేట్ 11వ అంతర్జాతీయ యోగా శిక్షణ తరగతులు శనివారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్- 9 రోడ్డులో చదును చేస్తున్న రోలర్

రాజధానిలో రహదారుల
పనులు ముమ్మరం

- తొలి దశలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ
- శరవేగంగా అరడజనుకు పైగా రోడ్ల నిర్మాణం
- తుది దశకు వెస్ట్ బైపాస్ పెండింగ్ వర్కులు
- త్వరలో మరిన్ని రోడ్ల పనులు ప్రారంభం
- అకాల వర్షాలతో అనుకోని ఆటంకాలు
- నీరు తోడుకుంటూ పనులను సాగిస్తున్న పరిస్థితి

గుంటూరు, మే 31(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రహదారుల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుత సచివాలయం మొదలు హైకోర్టు, న్యాయమూర్తుల నివాసాలు, మంత్రుల ఆవాసాలు, ఐకానిక్ భవన సముదాయాలను కలిపే రోడ్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధాని మోదీ లాంఛనంగా పనులు ప్రారంభించడానికి ముందే మౌలిక సదుపాయాలు కల్పించుకున్న కాంట్రాక్టు సంస్థలు ఆ తరువాత పనుల్లో వేగం పెంచాయి.

● వేగంగా ఎన్ సిరీస్ రోడ్ల పనులు

రాజధానిలో అత్యంత కీలకమైన ఐకానిక్ టవర్స్, అసెంబ్లీ, శాశ్వత హైకోర్టు, సచివాలయ భవన సముదాయాలు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాలను కలిపే ఎన్ 11, ఎన్ 10 రోడ్ల పనులు జోరుగా సాగుతున్నాయి. ఎన్ 11 రోడ్డులో గతంలో ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రెయిన్ల నిర్మాణ పనులను పది హేను రోజులుగా కొనసాగిస్తున్నారు. దాంతోపాటు ముఖ్యమంత్రి నివాసానికి అత్యంత సమీపంలో ఉండే ఎన్ 10 రోడ్డులో కూడా పనులు మొదలయ్యాయి. ఎన్ 12, 9 రోడ్లలో కూడా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు జరుగుతున్నాయి. కృష్ణయ్యపాలెం, ఎర్రబాలెం సమీపంలో ఎన్ 3 రోడ్డు పనులకు కూడా శ్రీకారం చుట్టారు. ప్రస్తుత సచివాలయం వెనుక భాగం నుంచి వెళ్లే ఎన్ 9 రోడ్డు మల్కాపురం క్రాస్‌రోడ్డు దగ్గర ఈ 4 రోడ్డును కలుస్తుంది. అక్కడ కూడా ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 3 లేన్లను మరింత విస్తరిస్తున్నారు.

ఈ-సిరీస్ రోడ్ల పనులు పరుగులు

రాజధాని నిర్మాణంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలిపే ఈ సిరీస్ రోడ్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. సీడ్ యాక్సిస్ రోడ్డు (ఈ- 3) రోడ్డును కూడా మరింత విస్తరిస్తున్నారు. తుళ్లూరు వద్ద చర్చి నిర్మాణాన్ని పక్కకు జరిపి అక్కడ కూడా పనులు పూర్తి చేశారు. ఈ-4, ఈ-5 రోడ్లతో పాటు సీఎం చంద్రబాబు ఇంటి ముందు నుంచి వెళ్లే ఈ-6 రోడ్డు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్లతోపాటు రాజధానిని అనుసంధానించే వెస్ట్ బైపాస్ రోడ్డు పనులు కూడా తుది దశకు చేరాయి. ఇప్పటికే కృష్ణా నదిపై నిర్మిస్తున్న వారధి నిర్మాణం పూర్తికాగా, అరకొరగా ఉన్న మిగిలిన పనులు కూడా చివరి దశకు చేరాయి. దీంతో ఆ రోడ్డు కూడా త్వరలో అందుబాటులోకి రానుంది.

● అకాల వర్షాలతో ఆటంకాలు..

మే నెల మొత్తం వర్షాలతోనే గడిచిపోయింది. గడిచిన రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలు రోడ్ల నిర్మాణ పనులకు ఇబ్బందులు తెచ్చిపెట్టాయి. రోడ్ల నిర్మాణంలో భాగంగా మొదలు పెట్టిన అండగర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు వానల కారణంగా మందగించాయి. డ్రెయినేజీ కోసం తీసిన గుంతల్లో నీరు నిండిపోవడంతో పనులు ఆగిపోతున్నాయి. ఏ రోజుకారోజు నీటిని తోడుతున్నా తిరిగి గుంతల్లో నీరు చేరుతుండడంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి.



ఎన్- 9, ఈ -4 జంక్షన్లో అదనపు వంతెన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు



అద్దిస్ అబాబాలో పర్యటిస్తున్న అఖిలపక్ష బృందం సభ్యులు సుప్రియా సూలే, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

'సిందూర్' ఆవశ్యకతను వివరించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌ను వివరించేందుకు భారత అఖిలపక్ష బృందం ప్రపంచ దేశాల పర్యటనలో ఉంది. దీనిలో భాగంగా ఇథియోపియా దేశ రాజధాని అద్దిస్ అబాబాలో సుప్రియా సూలే నేతృత్వంలో అఖిలపక్షం బృందం శనివారం పర్యటించింది. ఇథియోపియా మాజీ ప్రధాని హైలేమరియం డెస్సాలెగ్న్‌తో బృందం భేటీ అయ్యింది. ఈ బృందంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, రాజీవ్ ప్రతాప్ రూడీ, మనీస్ తివారీ, అనురాగ్ సింగ్ ఠాకూర్, విక్రమ్‌జీత్ సింగ్, ఆనంద్‌శర్మ, వి.మురళీధరన్, ఐక్యరాజ్య సమితికి భారత దేశ మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ ఉన్నారు.

పోలికలే.. పసి ప్రాయానికి ప్రమాదం

(5వ పేజీ తరువాయి)

గురువుతున్నారు. దీంతో ముఖ్యమైన కౌమార దశ తీవ్ర ఒత్తిడిలో నలిగిపోతోంది.

స్పష్టత లేని లక్ష్యం..

సమాజంలో నిలిచే ప్రతి విజయం తమ ఇంట్లోనే జరగాలనే భావన కొత్తగా ప్రతి ఒక్కరిలో మొదలైంది. ఇది ఒక్క క్రీడల్లోనే కాదు.. అన్ని విషయాల్లోనూ ఇలానే జరుగుతోంది. ఒక విద్యార్థి ఐఐటీలో ర్యాంకు సాధించినా, రూ.లక్షల వేతనంతో ఉద్యోగం పొందినా.. ఆఖరికి యూట్యూబ్ వీడియోలతో ఫేమస్ అయినా.. మీరు కూడా అలా చేయండి అంటూ పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి తెస్తున్నారు. అంతేగాక తాము జీవితంలో కోల్పోయింది.. తమ పిల్లలు సాధించాలని అనుకుంటూ ఉంటారు. కాకపోతే ఏ రంగంలో రాణించాలో సరైన నిర్దేశం చేయలేకపోతున్నారు. ఏదో ఒకటి సాధించాలని చెబుతున్నారే కానీ, అది ఏంటి అనేది స్పష్టంగా పిల్లలకు చెప్పలేకపోతున్నారు.

గుంటూరులోని పట్టాభిపురానికి చెందిన ఓ విద్యార్థిని పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 560 మార్కులు సాధించింది. తమ పిల్లలకు ఈ మార్కులు వస్తే ఏ తల్లిదండ్రులైనా ఎగిరి గంతేస్తారు. కానీ, విద్యార్థినిని తక్కువ మార్కులు వచ్చాయని తండ్రి మందలించాడు. దీంతో ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది.

తల్లిదండ్రుల పాత్రే కీలకం

పిల్లలు సాధించిన విజయాల్లో తల్లిదండ్రుల పాత్రే కీలకం. చాలా మంది తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. విజేతల కథలను స్ఫూర్తి పొంది.. తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని పిల్లలకు చెప్పాలి. కానీ, వారి ఆసక్తిని గమనించకుండా ఆయా రంగాల్లోకి వెళ్లి విజయాలు సాధించమంటే ఎంతవరకు సాధ్యమవుతుందో ఆలోచన చేయాల్సిన అవసరం చాలా ఉంది.

చులకన చేయొద్దు..

పరీక్షల ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించినా.. ఆ ఒక్క శాతం ఎందుకు వదిలేశావని పిల్లలను ప్రశ్నించే తల్లిదండ్రులు సమాజంలో చాలామందే ఉన్నారు. అంతటితో ఆగక.. ఖర్చుల లెక్క బయటకు తీస్తారు. ఇంకెవరినో ఉదాహరణగా చూపుతూ చులకన చేస్తారు. దీనినే విశ్వామిత్ర పెంపకం అంటారు. ప్రస్తుతం 50 శాతం పైన తల్లిదండ్రులు ఇదే పెంపకాన్ని అనుసరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

కౌమర దశ కీలకం...మానసిక వ్యాధి ప్రమాదం

కౌమర దశ చేరుకునే పిల్లల్లో అనేక సందేహాలు తలెత్తుతుంటాయి. వాటి నివృత్తికి తల్లిదండ్రులే చొరవ చూపాలి. అనుమానాలను, వారిలో ఉండే మానసిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. ఒత్తిడి తట్టుకోలేక ఈ మధ్య యువత సెబ్లింగ్ రైవలరీ అనే మానసిక వ్యాధి భారిన పడుతున్నారు. ఈ వ్యాధి భారిన పడినవారు.. ఒక దశలో తల్లిదండ్రులు చెప్పినవన్నీ సాధించినట్లు వారిలో వారే మాట్లాడుకుంటూ ఉంటారు. గోప్పవాళ్లం అయ్యామని అనుకుని చేతులు ఊపడం, ఆటో గ్రాఫ్‌లు ఇవ్వడం వంటివి చేస్తుంటారు. ఈ వ్యాధిని తొలిదశలో గుర్తించలేకపోతే కొంత కాలం తర్వాత పిచ్చివాళ్లుగా మారే ప్రమాదముంటుందని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పెరుగుతున్న ఆత్మహత్యలు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాలుగేళ్లలో దాదాపు 220 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు ఎక్కువగా వీక్షించడం. ఒంటరితనం, మానసిక ఒత్తిడి వంటి కారణాలతో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు.

పోలికలతోనే ప్రమాదం

పిల్లలను నేరుగా తిడితే వారికి భరించే శక్తి ఉంటుంది. కానీ, ఇతరులతో పోల్చుతూ మాట్లాడితే మాత్రం తీవ్ర మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఆ సమయంలో వారికి ఆత్మహత్య చేసుకోవాలనేంత బాధగా ఉంటుంది. 'మీ పిల్లవాడు వృద్ధిలోకి రాలేక పోతున్నాడు.' అన్న బంధువుల మాటలకు వారికి సమాధానం చెప్పలేక.. ఇంటికి వచ్చి పిల్లలనే తిట్టే తల్లిదండ్రులే ప్రస్తుతం ఎక్కువ. స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటారుగాని.. వాటి అమల్లో మాత్రం మధ్య తరగతి మనస్తత్వం తల్లిదండ్రులకు అడ్డుగా మారుతుంది. చివరికి దుస్తుల విషయంలో కూడా ఎదురింటి వారిని, పక్కింటి వారిని అనుసరిస్తూంటారు. చదువులో కూడా ఎదురింటి పిల్లలు ఎక్కడ చదివితే అక్కడే చదివిస్తుంటారు.

పిల్లల పెంపకంలో పెరిగిన వ్యత్యాసాలు

పిల్లల పెంపకంలో 2005 నాటికి, అంతకు ముందు తల్లిదండ్రులకు ఎంతో వ్యత్యాసం ఉందని మానసిక నిపుణులు చెబుతున్నారు. వృత్తి, ఉద్యోగంలో మరింత ఉన్నతంగా రాణించేలా నాటితరం తల్లిదండ్రుల పెంపకం ఉండేదని, ప్రస్తుతం భిన్నంగా ఉందని అంటున్నారు. 2005 తర్వాత పుట్టిన పిల్లలకు కౌమారం వచ్చే నాటికి నిర్దిష్టమైన లక్ష్యాలు లేవు. పూర్తి యాంత్రిక జీవితంలో తల్లిదండ్రులు ఉండటం వల్ల.. ప్రస్తుత ప్రపంచంలో ఎక్కడ వెనుకబడిపోతారో అనే ఆందోళనతో ఒకటి కంటే ఎక్కువ లక్ష్యాలను వారి ముందు ఉంచుతున్నారు.

దీర్ఘకాలిక శిక్షణతోనే విజయాలు : జీవీఎస్ ప్రసాదు, అథ్లెటిక్ కోచ్, గుంటూరు



ఏ రంగంలోనైనా.. దీర్ఘకాలిక శిక్షణ, కఠోర శ్రమతోనే పిల్లలు రాణిస్తారనే అనే విష యాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి. ముఖ్యంగా పిల్లల ఆసక్తిని గమనించాలి. పతకాల మాట అటుంచితే ప్రతి ఒక్కరూ ఆటలపై శ్రద్ధ చూపాలి. మంచి క్రీడాకారులు శారీరక దృఢత్వంతో పాటు మంచి పౌరులుగా రాణిస్తారు.


పిల్లల ఆసక్తిని గమనించాలి : డాక్టర్ వి.వెంకట కిరణ్, మానసిక వైద్య నిపుణులు, జీజీహెచ్



స్మార్ట్ ఫోన్, చౌక ధరలో ఇంటర్నెట్ వచ్చిన తర్వాత రాత్రికి రాత్రే చాలామంది ఫేమస్ అవుతున్నారు. వీటిలో ఎక్కువ శాతం తాత్కాలికమే. దీనిని గుర్తించలేక చాలమంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి తెస్తుంటారు. ఇది మంచి పద్దతి కాదు. 8 ఏళ్లు దాటిన తర్వాత పిల్లల ఆసక్తిని గమనించడం కష్టమేమికాదు. దానిని గుర్తించి చదువుతోపాటు,ఆ రంగంలో శిక్షణ ఇప్పించాలి.

వ్యవసాయశాఖలో.. బదిలీలు

- మాజీ మంత్రి దగ్గర బంధువుకు ఐదు సిఫార్సు లేఖలు
- కీలక స్థానాలన్నీ వైసీపీ అధికార గణానికే
- చక్రం తిప్పుతున్న కమిషనరేట్ అధికారులు



గుంటూరు సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు జిల్లాకు చెందిన నేతకు కీలకమైన మంత్రి పదవి దక్కింది. నెల్లూరు వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తన బంధువులను ఆగమేఘాల మీద గుంటూరుకు తెచ్చేందుకు ఇక్కడ పనిచేస్తున్న ఇద్దరు ఏఓ (వ్యవ సాయ అధికారులు)లను తిరుపతి సరిహద్దుల్లోకి తీసుకెళ్లి పడేశారు. అప్పటి నుంచి సదరు అధికారులు జిల్లా కేంద్రానికి దగ్గరలో బాగా ఆదాయం వచ్చే పోస్టు ల్లో పనిచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. వాస్తవానికి అప్పట్లో అంత దౌర్జన్యంగా పోస్టుల్లోకి వచ్చిన వారు వేరే ప్రాంతాలకు వెళ్లాలి. కానీ, విచిత్రంగా అదే అధికారులను కోరుకున్న చోట నియమించమంటూ సిఫార్సు లేఖలు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. వారిలో ఒక అధికారి ఏకంగా ఐదు సిఫార్సు లేఖలను తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

జోన్-3లో భ్రష్టు పట్టిన బదిలీ ప్రక్రియ

జోన్-3లోని మండల వ్యవసాయ అధికారుల బదిలీ ప్రక్రియ పూర్తిగా భ్రష్టు పట్టింది. కమిషనరేట్ లోని ఇద్దరు కీలక అధికారులు మొత్తం బదిలీలను కలుషితం చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని కీలకమైన స్థానాల్లో వైసీపీ నేతల బంధువులకు, ముఖ్య అనుచర గణానికే దక్కేలా చేశారన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది.

చెల్లని టీడీపీ ఎమ్మెల్యేల లేఖలు..

వైసీపీకి అనుకూలంగా ఉన్న వ్యవసాయ అధికారులను కీలకమైన పోస్టుల్లో కూర్చోబెట్టేందుకు ఎంపీ, ఎమ్మెల్యేల లేఖలను అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. టీడీపీకి అనుకూలంగా ఉన్న అధికారుల విషయంలో మాత్రం ఈ సిఫార్సు లేఖలను బుట్టదాఖలు చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఇచ్చిన లేఖలను ఒక అధికారి కంటితో చూసేందుకు కూడా ఇష్టపడలేదని చెబుతున్నారు. సాక్షాత్తు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఫలానా మహిళా అధికారి తమకు అవసరం లేదని చెప్పి నా.. ఆమెను అక్కడే ఉంచే విధంగా జాబితా తయారు చేశారు. పల్నాడు జిల్లాలోని ఒక నియోజక వర్గంలో పనిచేస్తున్న ఏఓ గత నాలుగు సంవత్సరాల నుండి అక్కడ పనిచేస్తూ.. అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కోసం ఎన్నికల్లో తీవ్రంగా పనిచేశారు. ఆ పోస్టు కోసం టీడీపీకి మద్దతుగా ఉన్న బీసీ వర్గానికి చెందిన ఏఓ దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు అక్కడ పోస్టింగ్ ఇవ్వాలని ముఖ్య నేతలు సిఫార్సు చేసినా.. వైసీపీ నేత కోసం రాత్రింబవళ్లు కష్టపడిన ఏఓకే కమిషనరేట్‌లోని అధికారులు లైన్ క్లియర్ చేశారు. చేసేది లేక బీసీ వర్గానికి చెందిన ఏఓ నరసరావుపేటకు మారినట్లు తెలుస్తోంది.

జిల్లా కేంద్రంలో కీలక స్థానాల్లో...

గుంటూరు జిల్లా కేంద్రంలో చాలా ఏఓ పోస్టులు వివిధ విభాగాల్లో ఉన్నాయి. వాటన్నిటిల్లో గడచిన ఆరేళ్లుగా వైసీపీ నేతల సిఫార్సుతో వచ్చిన వాళ్లే ఉన్నారు. ప్రస్తుత బదిలీల్లో వాళ్లకు స్థాన చలనం ఉంటుందని అందరూ భావించారు. కానీ ఒక్కరిని కూడా ఆయా పోస్టుల నుంచి కదిలించలేదు. అసోసియేషన్ పేరుతో అదే పోస్టుల్లో కొనసాగేందుకు ప్రణాళిక రచించారు. పెదనందిపాడు మండలం కీలకంగా వ్యవహరించే కొందరు వైసీపీ నేతల బంధువు గత ప్రభుత్వం నుంచి జిల్లా కేంద్రంలో కీలక స్థానం లో కొనసాగుతున్నారు. ఆయనపై డీలర్లు కూడా పలు ఆరోపణలు చేస్తున్నా.. సదరు ఏఓ కోసం గతంలో ఇక్కడ పనిచేసి పీకల్లోతు అవినీతిలో కూరుకు పోయిన ఒక మహిళా అధికారి కమిషనరేట్లో చక్రం తిప్పినట్లు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అసోసియేషన్ పేరు తో అనేక మంది పాత స్థానంలోనే పాతుకు పోయినట్లు చెబుతున్నారు.

ఏడేళ్లు దాటినా అక్కడే

ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన బదిలీల జీఓ ప్రకారం ఒకే స్టేషన్ లో ఐదేళ్లు సర్వీస్ పూర్తి చేసిన వారిని కచ్చితంగా బదిలీ చేయాలి. గుర్తింపు ఉన్న ఉద్యోగుల యూనియన్‌లలో ఉన్నవారికి మాత్రం మినహాయింపు ఉంటుంది. వ్యవసాయ అధికారుల బదిలీలలో ఈ నిబంధనను దుర్వినియో గం చేసినట్లు తెలుస్తోంది. కొందరు వ్యవసాయ అధికారులు ఒకే స్టేషన్‌లో ఏడేళ్ల నుంచి పనిచేస్తున్నా రు. బదిలీల దగ్గరికి వచ్చేటప్పటికి వారి సర్వీస్‌ను ఐదేళ్లు మాత్రమే చూపించారు. ఏకంగా రెండేళ్ల సర్వీస్‌ను ఎగరగొట్టేశారు. ఉద్దేశ్య పూర్వకంగానే జాబితాలో ఇటువంటి పొరపాట్లకు చోటు కల్పించినట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ఏడేళ్లు దాటినా అదే స్థానంలో ఉండెందుకు అసోసియేషన్ పాయిం ట్‌ను వినియోగించారు. అసలు గుర్తింపు లేని కొన్ని అసోసియేషన్ లను ఎలా పరిగణలోకి తీసుకున్నారన్నది ప్రశ్నర్థకంగా మారింది.

పెద్దల పేర్లు చెప్పి వసూళ్లు

వ్యవసాయ శాఖలో జరుగుతున్న బదిలీల పర్వంలో భారీ అవినీతి జరిగినట్లు చెబుతున్నారు. కొంతమంది పెద్దల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దానిపై కొందరు ముఖ్యులు ఆరా తీసి కొందరిపై నిఘా వేసినట్లు చెబుతున్నారు.



కౌంటర్‌లో నిరీక్షిస్తున్న వినియోగదారులు

పార్శిల్‌కు తప్పని నిరీక్షణ

● ఆర్టీసీ కార్గోలో వినియోగదారుల బారులు ● కౌంటర్లు పెంచాలని విజ్ఞప్తి

గుంటూరు, మే 31(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ సరుకు రవాణా సంస్థ కార్గో పార్శిల్ డిపాజిట్‌లకు వెళితే వినియోగదారులు గంటల తరబడి పడిగాపులు పడాల్సి పరిస్థితులు ఏర్పడ్డాయి. వస్తువులు పార్శిల్‌కు ఇవ్వాలంటే క్యూలో నిల్చున్న వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ఆర్టీసీ కార్గో పార్శిల్ సంస్థలో వివిధ రకాల వస్తువులు నిత్యం పెద్ద ఎత్తున ఎగుమతి, దిగుమతులు అవుతుంటాయి. గతంలో ఆర్టీసీకి అనుబంధంగా ప్రైవేటు సంస్థ ఏఎన్ఎల్ పార్శిల్ రవాణా వ్యాపారం నిర్వహించింది. రాష్ట్ర విభజన అనంతరం ఆర్టీసీ సొంతంగా 2016 నుంచి ఆర్టీసీ కార్గో పార్శిల్ సంస్థకు శ్రీకారం చుట్టింది. వస్తువులు ఎక్కడి నుంచి ఎక్కడికైనా 24 గంటల్లో చేరేలా ప్రణా ళికలు రూపొందించింది. వస్తు రవాణా గ్యారంటీ, నమ్మకంతో కూడిన వ్యాపారం కార్గో నిర్వహిస్తోంది. సరుకు రవాణాపై కిలో మీటర్ల దూరం, వస్తువు బరువును బట్టి చార్జీ నిర్ణయిస్తున్నారు.

పెరుగుతున్న ఆదరణ

గుంటూరు ఎన్‌టీఆర్ ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో పార్శిల్ రవాణా సంస్థకు నిత్యం ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోంది. ఇక్కడ నుంచి నిత్యం హై దరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అనంతపూర్ ప్రాంతాలకు పెద్దఎత్తు న సరుకు రవాణా జరుగుతోంది. గత ఆర్థిక సం వత్సరంలో రూ.12.21 కోట్లతో రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్గో నిలిచి నట్లు అధికారులు తెలిపారు. ఇలా రోజురోజుకు ఆర్టీసీ కార్గో పార్శిల్‌సంస్థకు వినియోగదారులు ఆదరణ పెరుగుతోంది.

ఆదరణ స్థాయిలో పెరగని కౌంటర్లు

వినియోగదారుల తాకిడికి అనుగుణంగా అధికా రులు మాత్రం ఆ స్థాయిలో కౌంటర్లు పెంచడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం ఎన్‌టీఆర్ బస్టాండ్ ప్రాంగణంలోని కార్గో సంస్థకు పెద్ద ఎత్తున వినియోగదారులు చేరుకున్నారు. ఈ క్రమం లో రద్దీగా ఉండటంతో ఒక్కొక్కరు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. దాంతో వారంతా అసహనం వ్యక్తం చేశారు. రద్దీ సమయాల్లోనైనా మరో కౌంటర్ ఏర్పాటు చేయాలని పలుమార్లు వినియోగదారులు కోరినప్పటికీ కార్గో అధికారులు పెడ చెవిన పెడుతు న్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారు లు స్పందించి రద్దీ సమయాల్లోనైనా అదనపు కౌం టర్లు ఏర్పాటు చేసి, వినియోగదారుల ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అవీ..ఇవీ..

రాతిమండప నిర్మాణానికి విరాళం


వెంకటరావుకు రసీదును అందజేస్తున్న ఈవో తిమ్మానాయుడు

అద్దంకి, మే31 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ రాతిమండపం నిర్మాణానికి బల్లికురవ మండలం వి.కొప్పెరపాడుకు చెందిన కామినేని వెంకటరావు, సుచరిత దంపతులు రూ.1,00,116లను ఈఓ తిమ్మానాయుడుకు శనివారం అందజేశారు. ముండ్లమూరుకు చెందిన మేదరమెట్ల శేషగిరిరావు, దేవకిదేవి దంపతులు, కుమారుడు, కోడలు రామకృష్ణ, సౌజన్య దంపతులు శింగరకొండ లోని టీటీడీ కళ్యాణ మండపంలో వరుని గది ఆధునీకరణకు అవసరమైన ఏసి,డబుల్‌కాట్, బెడ్, గ్రీజర్ ల ఏర్పాటు కు అవసరమైన 1.25 లక్షల రూపాయలను ఈవో తిమ్మానాయుడుకు అందజేశారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి


సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణం చేస్తున్న నాగరాజస్వామి

మేదరమెట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణేశ్వర స్వామి షష్ఠిని మండలంలోని కృష్ణరాజువారిపాలెంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ధ్వజారోహణం, హోమాలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం గణపతిపూజ, మహన్యాస పూర్వ రుద్రాభిషేకం, సహస్ర నామావళి, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని నాగరాజస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో రథోత్సవం జరిపారు. రాత్రి ఊంజల్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 50 సంవత్సరాల నుండి కృష్ణంరాజువారి పాలెం(రెడ్డిపాలెం) శ్రీ సుబ్రహ్మణేశ్వరస్వామి క్షేత్రం ప్రసిద్ధి చెందింది. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

దళితుల హక్కులపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

అద్దంకి, మే31 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని వసతి గృహ సంక్షేమ అధికారి సీహెచ్‌వీ నారాయణ అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా శ నివారం సాయం త్రం అద్దంకి పట్టణంలోని గుర్రాల కాలనీ లో ఎస్సీ, ఎస్టీల హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ టీడీపీ అధ్యక్షురాలు పిన్నింటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగాపై శిక్షణ


విద్యార్థులతో యోగా చేయిస్తున్న శిక్షకులు

బల్లికురవ. మే 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో వచ్చే నెల 21వ తేదీవరకు యోగా కార్యక్రమాలను అధికారులు చే పడుతున్నారు. శనివారం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో విద్యా ర్థులకు యోగాంధ్రకు సంబంధించి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంబడిపూడి ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ శేషసాయి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు అని తెలిపారు.

నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

మార్టూరు, మే31 (ఆంధ్రజ్యోతి): మార్టూరులో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గం నూతన కమిటి శనివారం సాయంత్రం దేవస్థానంలో బాధ్యతలు స్వీకరించారు.వారిలో కమిటి అధ్యక్షులుగా కనమర్లపూడి సాంబ శి వరావు,సెక్రటరీగా కనమర్లపూడి కోటేశ్వరరావు,ట్రెజరర్ గా మోదడుగు మురళీ లు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గుడివాడ సుబ్రమణ్యం, గుర్రం శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల కన్నెర్ర


కొండపిలో రాస్తారోకో చేస్తున్న పొగాకు రైతులు

కొండపి, మే 31 (ఆంధ్రజ్యోతి) : పొగాకు రైతులు కన్నెర్ర చేశారు. వ్యాపారుల తీరుకు నిరసనగా కొండపిలో కొనుగోళ్లను బహిష్కరించారు. స్థానిక వేలం కేంద్రం వద్ద రాస్తారోకోకు దిగారు. నెన్నూరుపాడు గ్రామానికి చెందిన రైతులు శనివారం పొగాకు బేళ్లను వేలానికి తీసుకువచ్చారు. మేలిమి రకాన్ని నాణ్యతను బట్టి కిలో రూ.200పైన కొనుగోలు చేయాల్సి ఉండగా ఆ ధర ఇవ్వకుండా అత్యధిక బేళ్లను వ్యాపారులు నోబిడ్ చేశా రు. అదేసమయంలో లోగ్రేడ్ రకానికి కిలోకు రూ.200 ఇచ్చారు. దీంతో రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నాణ్యమైన పొగా కును కొనుగోలు చేయకుండా లోగ్రేడ్‌కు అధిక ధరలు ఇవ్వడం ఏమిటని వ్యాపారులను, బోర్డు అధికారులను నిలదీశారు. వేలాన్ని నిలిపివేసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం వేలం పునఃప్రారంభమైంది. శనివారం వేలం కేంద్రా న్ని రైతుకూలీ సంఘం నాయకులు సందర్శించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సిరిగిరి లలితకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు బెజవాడ శివరామ కృష్ణయ్య, గొల్లపల్లి వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు

సాదాసీదాగా సాగిన మున్సిపల్ సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, హాజరైన కౌన్సిలర్లు

అద్దంకి,మే31(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పదవీ కాలం దగ్గర పడుతున్నందున ఆ లోపు మంజూరైన అన్ని పనులు పూర్తి చేయించాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ విద్యుత్‌శాఖ మంత్రి రవికుమార్ కృషితో ఇటీవల మంజూరైన రూ.3కోట్లలకు సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. గతంలో బిల్లులు చెల్లింపులు ఆలస్యమైనందున కాంట్రాక్టర్లు పనులు చేయడం ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం బిల్లుల చెల్లింపు వేగవంతం అయినందున మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచనున్నట్లు తెలిపారు.

సాదాసీదాగా సమావేశం

అద్దంకి మున్సిపల్ సమావేశం సాదాసీదాగా సాగింది. అజెండా లోని 58 తీర్మానాలను ఆమోదించినట్లు చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ లు దేసు పద్మేష్, అనంతలక్ష్మి, కౌన్సిలర్ లు, మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల మిషన్లు ఆన్‌లైన్‌కు అనుసంధానం


మిషన్లను అనుసంధానం చేస్తున్న అధికారులు

పంగులూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 34 రేషన్ షాపులకు సంబంధించిన కొలత మిషన్లు, ఈ-పాస్ యంత్రాలను అప్‌డేట్ చేసి ఆన్‌లైన్‌కు అనుసంధానం చేసినట్లు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ పి.లిల్లీ తెలిపారు. మండల డీలర్లతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం మిషన్ల ఆన్లైన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రాలజీ లిల్లీ మాట్లాడుతూ మండలంలోని 34 రేషన్ షాపులకు సంబంధించిన కాటామిషన్లను స్థానిక రెవెన్యూ కార్యాలయానికి తీసుకొచ్చి తెచ్చి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. కాటాలు ఆన్‌లైన్ చేయడం ద్వారా రేషన్ పంపిణీ పారదర్శకంగా జరిగేందుకు వీలుంటుందన్నారు. రేషన్ పంపిణీలో జాప్యం జరుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తహసీల్దార్ సింగారావు మాట్లాడుతూ రేషన్ దుకాణాల మిషన్లు ఆన్లైన్ చేయడం ద్వారా రేషన్‌పంపిణీ సమాచారం అందుబాటులో ఉండటంతో పాటు అవినీతికి ఆస్కారం ఉండదన్నారు. సరుకు ఏ ధరకు అమ్ముతోంది, నిల్వ ఉన్న స్టాక్ వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు గుడిపాటి సుబ్బారెడ్డి, మండల డీలర్లు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు చౌక దుకాణాల ద్వారా అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని బాపట్ల పార్లమెంట్ తెలుగుమహిళా అధికారిక ప్రతినిధి రావిపాటి సంధ్య అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.1600 కోట్లతో వాహనాలను కొనుగోలు చేసి నెలలో రెండు రోజులు మాత్రమే రేషన్ పంపిణీ అరకొరగా చేసి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి పేదకు రేషన్ అందించాలని ప్రతి నెల 1వతేది నుండి 15వ తేదీ వరకు సరుకులు అందించే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటివద్ద రేషన్ అందించే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశ్వహిందూ పరిషత్ సేవాసమితి సేవలు అభినందనీయం


విశ్వహిందూ పరిషత్ సేవాసమితి బృందం

ఇంకొల్లు,మే 31,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు విశ్వహిందూ పరిషత్ సేవాసమితి సేవలు అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. వేసవికాలం ప్రారంభం మార్చి 31వ తేదీ నుంచి మే 31 వరకు ఇంకొల్లు బస్టాండులో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి 60 రోజులపాటు నిరంతరాయంగా సేవలందించడం పట్ల సేవా సమితి అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావును అభినందించారు. ప్రతి రోజు దాతల సహకారంతో ప్రయాణికులకు నిత్యం మజ్జిగ,మంచినీటిని అందించామని సహకరించిన దాతలకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. చివరి రోజు శనివారం దాతలు జాగర్లమూడి శివప్రసాద్, వేణుబాబు చలివేంద్రంలో మజ్జిగ అందజేయగా, అరటిపండ్లు అన్నెం ఆదియ్య, నాని అందజేసినట్లు అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. దాతలను సేవాసమితి సభ్యులు అభినందించారు.

95 శాతం పింఛన్ల పంపిణీ


పంగులూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పంగులూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో స్వరూపారాణి తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం 21 గ్రామ పంచాయితీలలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేపట్టారు. మండలంలో 7,744 మందికి రూ.3,24,43,500ల మొత్తాన్ని పింఛన్‌గా అందజేసినట్లు ఆమె తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అద్దంకిలో 93 శాతం

అద్దంకి : పట్టణంలో పింఛన్ల పంపిణీ మొదటి రోజు శనివారం 93 శాతం పూర్తయినట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. మొత్తం 3994 మందికి రూ.1.66 కోట్ల పంపిణీ చేయాల్సి ఉండగా 93 శాతం పూర్తయిందన్నారు. ఆదివారం సెలవు కావడంతో ముందస్తు గానే శనివారం పంపిణీ జరిగింది.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఒంగోలు కలెక్టరేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండా లని ఎన్‌సీడీ నోడల్ అధికా రి డాక్టర్ భగీరధి పేర్కొ న్నారు. ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులో ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొగాకు ఉత్పతుల వల్ల క్యాన్సర్ వస్తుందని, ప్రజ లకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఫ్లోరోసిస్ వైద్యాధికారి అనిల్, జిల్లా మాస్‌మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలికలే.. పసిప్రాయానికి ప్రమాదం

(5వ పేజీ తరువాయి)

గురువుతున్నారు. దీంతో ముఖ్యమైన కౌమార దశ తీవ్ర ఒత్తిడిలో నలిగిపోతోంది.

స్పష్టత లేని లక్ష్యం..

సమాజంలో నిలిచే ప్రతి విజయం తమ ఇంట్లోనే జరగాలనే భావన కొత్తగా ప్రతి ఒక్కరిలో మొదలైంది. ఇది ఒక్క క్రీడల్లోనే కాదు.. అన్ని విషయాల్లోనూ ఇలానే జరుగుతోంది. ఒక విద్యార్థి ఐఐటీలో ర్యాంకు సాధించినా, రూ.లక్షల వేతనంతో ఉద్యోగం పొందినా.. ఆఖరికి యూ ట్యూబ్ వీడియోలతో ఫేమస్ అయినా.. మీరు కూడా అలా చేయండి అంటూ పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి తెస్తున్నారు. అంతేగాక తాము జీవితంలో కోల్పోయింది.. తమ పిల్లలు సాధించాలని అనుకుంటూ ఉంటారు. కాకాపోతే ఏ రంగంలో రాణించాలో సరైన నిర్దేశం చేయలేకపోతున్నారు. ఏదో ఒకటి సాధించాలని చెబుతున్నారే కానీ, అది ఏంటి అనేది స్పష్టంగా పిల్లలకు చెప్పలేకపోతున్నారు.

తల్లిదండ్రుల పాత్రే కీలకం

పిల్లలు సాధించిన విజయాల్లో తల్లిదండ్రుల పాత్రే కీలకం. చాలా మంది తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. విజేతల కథలను స్ఫూర్తి పొంది.. తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని పిల్లలకు చెప్పాలి. కానీ, వారి ఆసక్తిని గమనించకుండా ఆయా రంగాల్లోకి వెళ్లి విజయాలు సాధించమంటే ఎంతవరకు సాధ్యమవుతుందో ఆలోచన చేయాల్సిన అవసరం చాలా ఉంది.

చులకన చేయొద్దు..

పరీక్షల ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించినా.. ఆ ఒక్క శాతం ఎందుకు వదిలేశావని పిల్లలను ప్రశ్నించే తల్లిదండ్రులు సమాజంలో చాలామందే ఉన్నారు. అంతటితో ఆగక.. ఖర్చుల లెక్క బయటకు తీస్తారు. ఇంకెవరినో ఉదహరణగా చూపుతూ చులకన చేస్తారు. దీనినే విశ్వామిత్ర పెంపకం అంటారు. ప్రస్తుతం 50 శాతం పైన తల్లిదండ్రులు ఇదే పెంపకాన్ని అనుసరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

కౌమర దశ కీలకం...

మానసిక వ్యాధి ప్రమాదం

కౌమర దశ చేరుకునే పిల్లల్లో అనేక సందేహాలు తలెత్తుతుంటాయి. వాటి నివృత్తికి తల్లిదండ్రులే చొరవ చూపాలి. అనుమానాలను, వారిలో ఉండే మానసిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. ఒత్తిడి తట్టుకోలేక ఈ మధ్య యువత సెల్లింగ్ రైవలరీ అనే మానసిక వ్యాధి భారిన పడుతున్నారు. ఈ వ్యాధి భారిన పడినవారు.. ఒక దశలో తల్లిదండ్రులు చెప్పినవన్నీ సాధించినట్లు వారిలో వారే మాట్లాడుకుంటూ ఉంటారు. గొప్పవాళ్లం అయ్యామని అనుకుని చేతులు ఊపడం, ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడం వంటివి చేస్తుంటారు. ఈ వ్యాధిని తొలిదశలో గుర్తించలేకపోతే కొంతకాలం తర్వాత పిచ్చివాళ్లగా మారే ప్రమాదముంటుందని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పెరుగుతున్న ఆత్మహత్యలు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాలుగేళ్లలో దాదాపు 220 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు ఎక్కువగా వీక్షించడం. ఒంటరితనం, మానసిక ఒత్తిడి వంటి కారణాలతో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు.

పోలికలతోనే ప్రమాదం

పిల్లలను నేరుగా తిడితే వారికి భరించే శక్తి ఉంటుంది. కానీ, ఇతరులతో పోల్చుతూ మాట్లాడితే మాత్రం తీవ్ర మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఆ సమయంలో వారికి ఆత్మహత్య చేసుకోవాలనేంత బాధగా ఉంటుంది. 'మీ పిల్లవాడు వృద్ధిలోకి రాలేకపోతున్నాడు.' అన్న బంధువులు మాటలకు వారికి సమాధానం చెప్పలేక.. ఇంటికి వచ్చి పిల్లలనే తిట్టే తల్లిదండ్రులే ప్రస్తుతం ఎక్కువ. స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటారుగాని.. వాటి అమల్లో మాత్రం మధ్య తరగతి మనస్తత్వం తల్లిదండ్రులకు అడ్డుగా మారుతుంది. చివరికి దుస్తుల విషయంలో కూడా ఎదురింటి వారిని, పక్కింటి వారిని అనుసరిస్తుంటారు. చదువులో కూడా ఎదురింటి పిల్లలు ఎక్కడ చదివితే అక్కడే చదివిస్తుంటారు.

పిల్లల పెంపకంలో పెరిగిన వ్యత్యాసాలు

పిల్లల పెంపకంలో 2005 నాటికి, అంతకు ముందు తల్లిదండ్రులకు ఎంతో వ్యత్యాసం ఉందని మానసిన నిపుణులు చెబుతున్నారు. వృత్తి, ఉద్యోగంలో మరింత ఉన్నతంగా రాణించేలా నాటితరం తల్లిదండ్రుల పెంపకం ఉండేదని, ప్రస్తుతం భిన్నంగా ఉందని అంటున్నారు. 2005 తర్వాత పుట్టిన పిల్లలకు కౌమారం వచ్చే నాటికి నిర్దిష్టమైన లక్ష్యాలు లేవు. పూర్తి యాంత్రిక జీవితంలో తల్లిదండ్రులు ఉండటం వల్ల.. ప్రస్తుత ప్రపంచంలో ఎక్కడ వెనుక బడిపోతారో అనే ఆందోళనతో ఒకటి కంటే ఎక్కువ లక్ష్యాలను వారి ముందు ఉంచుతున్నారు.

బాలికల విద్యతోనే సమాజాభివృద్ధి

- ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షురాలు కోటా ప్రసన్న
- ప్రతిభ చూపిన విద్యార్థినికి రూ.40వేల నగదు బహూకరణ


విద్యార్థికి నగదును అందజేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

పర్చూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : బాలికలు విద్యావంతులైతే కుటుంబంతో పాటు, సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ కోటా ప్రసన్న అన్నారు. ఇటీవల విడుదలైన పది పరీక్షల ఫలితాల్లో 596 మార్కులు సాధించి అగ్రగామిలో నిలిచిన ఎన్.హర్షితకు రోటరీ క్లబ్ కార్యదర్శి కోమటి ఆర్థిక సహకారంతో సమకూర్చిన రూ.40,000 నగదును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బొమ్మల కూడలిలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రం వద్ద రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాబోలు వెంకటేశ్వర్లు, కోటా శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కాసా అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి


ఎంపీడీవో శ్రీనివాసమూర్తిని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

చినగంజాం, మే 31(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని తహసీల్దార్ జె.ప్రభాకరరావు, టీడీపీ మండల అధ్యక్షులు పొద వీరయ్యలు అన్నారు. స్థానిక వెంకటేశ్వర కల్యాణమండపంలో ఎంపీడీవో అద్దంకి శ్రీనివాసమూర్తి పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈవోపీఆర్డీ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న ఎంపీడీవో దంపతలను తహసీల్దార్, మండల పరిషత్ అధికారులు, టీడీపీ నాయకులు, బంధువులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పలు మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచ్‌లు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, చినగంజాం, నీలాయపాలెం, పెదగంజాం, మోటుపల్లి, కొత్తపాలెం గ్రామ సర్పంచులు రాయని ఆత్మారావు, తూమాటి శ్రీనివాసరావు, నక్కల కృష్ణ, వి.సాంబశివరావు, ఆసోది బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు యార్లగడ్డ లక్ష్మి, పలు మండలాల ఎంపీడీవోలు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మే 31 (ఆంధ్రజ్యోతి): మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే బీఎన్‌విజయ్‌కుమార్ సూచించారు. నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయ ముఖ ద్వారం వద్ద ఎంపీపీ నలమలపు అంజమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీజీ, అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్, జ్యోతిరావ్ పూలే, టంగుటూరి ప్రకాశంపంతులు, ఏకలవ్య, గురు సంత్‌రవిదాస్ తదితరుల విగ్రహాలను శనివారం ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. తొలిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే బీఎన్‌ను వైసీపీ నాయకుడు నలమలపు కృష్ణారెడ్డి శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధానకార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, ఒమ్మెవరం సర్పంచ్ పాలపర్తి బాలకోటి, తెలగతోటి జాన్సన్, చాట్ల నారాయణ, ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు కొంజేటి ధనుష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాల్వలకు కాసులు

(5వ పేజీ తరువాయి)

సమాయత్తమవుతున్నారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో కాల్వల మరమ్మతులు చేపట్టనున్నారు. కాల్వల బాగుకు ప్రభుత్వం నడుంకట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వ పరిధిలో అధ్వానంగా ఉన్న మేజర్లు, మైనర్లు, సబ్ మైనర్ కాల్వల చివరి భూములకు పూర్తిస్థాయిలో సాగు నీరందించే లక్ష్యంతో పనులు చేపట్టనున్నారు. విత్తనాలు విత్తుకునే సమయం అసన్నమయ్యేలోగా కాల్వల్లో పూడికతీతతోపాటు అవసరమైన ప్రాంతాల్లో అత్యవసర మరమ్మతులు చేపట్టి పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం, సాగునీటి సంఘాలు సమాయత్తమయ్యాయి. నీటి సంఘాలు పనులు చేసేందుకు ముందుకు రాని పక్షంలో అటువంటి చోట్ల రూ.10 లక్షల విలువైన పనులకు స్వల్పకాలిక టెండర్లు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. యుద్ధప్రాతిపదికన కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టాలని కాడా కమిషనర్ సూచించారు. రుతు పవనాలు విస్తరించిన నేపథ్యంలో పనులకు ఆటంకం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. అయితే ఇప్పటికే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో కొన్ని కాల్వల పనులు ముందస్తుగా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో శనివారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి.

పనులు వేగవంతం

డెల్టా పరిధిలో కాల్వల మరమ్మతులకు ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చి ఉండటంతో నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. బాపట్ల కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అధికారుల బృందంతో కలిసి ఆయా పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు కూడా చేశారు. రూ.10 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిన చేపట్టే అవకాశం కల్పించడంతో నీటి సంఘాలు పనులకు శ్రీకారం చుట్టాయి. ఎక్స్‌కవేటర్లతో పీటీ ఛానల్, న్యూ ముత్తాయపాలెం, లంక, తుమ్మలశాఖ, అడవిబ్రాంచ్ తదితర కాల్వల మరమ్మతులు జరుగుతున్నాయి. ఇరిగేషన్, డ్రెయినేజి పరిధిలో 109 పనులను రూ.3.01 కోట్లతో చేస్తున్నారు.

తరగతి మారదా?

(5వ పేజీ తరువాయి)

వరండాలు, చెట్ల కింద చదువులు తప్పవని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. పునః ప్రారంభానికి గడువు ముంచుకొస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ఇప్పటికీ గత వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన నాడు నేడు పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదట్లో కొద్దిరోజులు పనుల్లో వేగం పెరిగినా అది మూణ్ణాళ్ల ముచ్చటగానే మారింది. దీంతో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా తరగతి గదులు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో రెండు విడతల్లో నాడు నేడు పనులు అనేక పాఠశాలల్లో అసంపూర్తిగానే ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.1000 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టారు. అయితే పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. ఇప్పటికీ వందల సంఖ్యలో పాఠశాలల్లో అసంపూర్తి గదులు నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. పూర్తయిన భవనాలకు ప్లాస్టింగ్, విద్యుత్ కనెక్షన్లు, ఫ్లోరింగ్, ప్లంబింగ్ తదితర పనులు కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో బోధన ఎలా చేయాలో అర్థం కాక ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయా పనులపై పర్యవేక్షణ లేకుండా పోయింది. గుంటూరు నగరంలోనే దాదాపు పది పాఠశాలల్లో నిర్మాణాలు పూర్తి కాలేదంటే మారుమూల ప్రాంతాల్లో పాఠశాలల్లో పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

సాగర్ నీటితో చెరువులకు జలకళ

● తాగునీటికి సమృద్ధిగా సాగర్ జలాలు ● సరఫరాను పర్యవేక్షిస్తున్న అధికారులు

మార్టూరు, మే31 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాలతో మండలంలోని వివిధ గ్రామాలలోని మంచినీటి చెరువులు జలకళను సంతరించుకున్నాయి. చెరువులకు సాగర్ జలాలు సమృద్ధిగా చేరడంతో నీటితో చెరువులు కళకళలాడుతున్నాయి. ఈ వేసవిలో గ్రామాలలో తాగు నీటిసమస్య తలెత్తకుండా ఉండడానికి సాగర్ జలాలను విడుదల కావడంతో కోనంకి ఎన్ఎస్పీ పరిధిలోని మార్టూరు మండలంలోని మంచినీటి చెరువులలోనికి నీరు సమృద్ధిగా చేరుతోంది.


యద్దనపూడి చెరువుకు చేరిన సాగర్ జలాలు

మండలంలో 13 నాన్‌నోటిఫైడ్ చెరువులు ఉండగా వాటిలో దాదాపుగా 75 శాతం మేర సాగర్ జలాలతో నిండాయి. మేజరు పంచాయతీ మండలంలోనే పెద్ద చెరువు మార్టూరు చెరువులో ముప్పాతికవంతు నీటితో నిండింది. అదేవిధంగా జొన్నతాళి, వలపర్ల, కోలలపూడి, తాటివారిపాలెం, బొల్లాపల్లి, చిమ్మిరిబండ, ద్రోణాదుల గ్రామాలలోని చెరువులు దాదాపుగా నిండిపోయాయి. రాజుపాలెం మేజరు పరిధిలోని నాగరాజుపల్లి, మార్టూరు, రాజుపాలెం చెరువులకు నీరు చేరుతోంది. రైతులకు వ్యవసాయం, పంటల కోసం ప్రస్తుతం నీటితో అవసరం లేకపోవడంతో చెరువులకు చేరే సాగర్ జలాలను కాలువల నుండి రైతులు పొలాలకు మళ్లించుకోవడం లేదు.

యద్దనపూడి మండలంలో

యద్దనపూడి మండలంలో కూడా దాదాపుగా 14 చెరువులకు సాగర్ జలాలు చేరుతున్నాయి. మండలంలో సూరవరపుపల్లి మినహా మిగిలిన గ్రామాల చెరువులకు సాగర్ జలాలు చేరుతున్నాయి. మండలంలోని గన్నవరం, పూనూరు గ్రామాలలోని చెరువులు నూరుశాతం నిండిపోయాయి. అనంతవరం గ్రామంలోని ఒక చెరువు పూర్తిగా నిండింది. ఇక మున్నంగి వారిపాలెం, తనుబొద్దివారిపాలెం, చిలుకూరి వారిపాలెం, చింతపల్లిపాడు, వింజనంపాడు, పోలూరు గ్రామాలలోని చెరువులు దాదాపుగా 75 శాతం నిండాయి. యద్దనపూడి చెరువుకు సమృద్ధిగా జలాలు చేరుతున్నాయి.

నూతలపాడు మేజరుకు నిలిచిన నీటి సరఫరా


రాంకూర్ రెగ్యూలేటర్ వద్ద నీటిని పరిశీలిస్తున్న ఎన్ఎస్పీ అధికారులు

శుక్రవారం నుంచి నూతలపాడు మేజరుకు సాగర్ జలాలను నిలిపివేశారు. బొల్లాపల్లి జీఎస్టీ వద్ద 250 క్యూసెక్కులు, పమిడిపాడు మేజరుకు 220, కోటపాడు మేజరుకు 90, ద్రోణాదుల మేజరుకు 120, రాజుపాలెం మేజరుకు 35 క్యూసెక్కులు సాగర్ జలాలు వెళుతున్నాయి. ఇక దిగువకు సక్రమంగా సాగర్ జలాలు సరఫరా జరిగేవిధంగా ఎన్ఎస్పీ డీఈ స్వామి, ఏఈ బాలకృష్ణ నాయక్ తదితరులు శనివారం రామకూరు రెగ్యులేటరు వద్ద పరిశీలించారు.

అవీ..ఇవీ..

మంత్రి గొట్టిపాటి కృషి ప్రశంసనీయం


ముప్పవరంలో సమావేశమైన టీడీపీ నేతలు

పంగులూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): కడపలో జరిగిన మహానాడు విజయవంతం చేయడంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషిని పలువురు మండలనేతలు ప్రశంసించారు. ముప్పవరం పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశమైన నేతలు మహానాడు కార్యక్రమానికి జనసమీకరణ కమిటీ కన్వీనర్‌గా మంత్రి గొట్టిపాటి రవికుమార్ కనబరిచిన పనితీరును మండల నేతలు గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.

నాపరాయితో వ్యక్తిపై దాడి

చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు


చికిత్స పొందుతున్న బాధితుడు

చినగంజాం (చీరాల), మే 31 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తిపై మరొక వ్యక్తి నాపరాయితో విచక్షణ రహితంగా దాడిచేసిన ఘటన చినగంజాం పరిధిలోని సోపిరాలలో చోటు చేసుకొంది. అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం మండల పరిధిలోని సోపిరాల గ్రామానికి చెందిన పర్వతరెడ్డి మురళీకీ, అదేగ్రామానికి చెందిన గోకన నాగరాజుకు ఉదయం సమయంలో మద్యందుకాణం సమీపంలో ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో దారికాచి ఇంటికి సైకిల్‌పై వెళుతున్న మురళీ ముఖంపై నాపరాయితో నాగరాజు దాడి చేశాడు. దీంతో బాధితుడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

గణనీయంగా తగ్గిన ఆలయ భూముల కౌలు

పంగులూరు, మే 31(ఆంధ్రజ్యోతి) : గతేడాది పంటల సాగుకు ప్రతికూలంగా ఉండడంతో ఆ ప్రభావం ఆలయ భూముల కౌలువేలంపై పడింది. గత ఏడాది మూడేళ్లకు జరిగిన కౌలు వేలంలో భూములు దక్కించుకున్న రైతులు, ఈ ఏడాది అదే కౌలుతో పంట సాగుచేసేందుకు ముందుకు రాలేదు. దీంతో పంగులూరులోని ఆలయ భూముల కౌలువేలం శనివారం మరోసారి నిర్వహించారు. భీమలింగేశ్వరస్వామి దేవస్థానం భూములు 46 ఎకరాలకు గత ఏడాది రూ.11.21 లక్షలు కౌలు పలకగా, ఈ ఏడాది అదే భూమికి కౌలు రూ.6.96 లక్షల కౌలు దక్కింది. గ్రామంలోని శ్రీ వీరేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 10 ఎకరాలకు గత ఏడాది రూ.3.28 వేలు కౌలు దక్కగా తిరిగి ఈ ఏడాది అదే భూమి కౌలు రూ.1.66 లక్షలు దక్కింది. కార్యక్రమంలో అద్దంకి ఏరియా ఇన్‌స్పెక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఈవో శ్రీనివాసరావు, మేదరమెట్ల ఈవో వాసుబాబు, రైతులు పాల్గొన్నారు.

నేడు సృజన సాహిత్య సమావేశం

అద్దంకిటౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): సృజన సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అద్దంకి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక కమలేశ్వరస్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కథాసంపుటి ఆవిష్కరణ సభ, పలు రంగాలలోని వారికి సన్మాన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున సాహితీ మిత్రులందరు హజరు కావాలని కోరారు.

సరిహద్దు రాళ్ల తొలగింపుపై కేసు నమోదు

గవినివారిపాలెం(చీరాల), మే 31 (ఆంధ్రజ్యోతి) : పొలం సరిహద్దు రాళ్ల తొలగింపుపై యజమాని ఈపూరుపాలెం పోలీసులను ఆశ్రయించాడు. మండల పరిధిలోని గవినివారి పాలెంకు చెందిన నక్కల నరేష్‌కు చెందిన పొలానికి సంబంధించిన హద్దు రాళ్లను అదే గ్రామానికి చెందిన దబ్బుకూటి వెంకన్న, శ్రీను తొలగించారు. దీంతో యజమాని ఫిర్యాదు చేయడంతో ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీని సత్కరిస్తున్న ప్రతినిధులు

చీరాల, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఎల్ఐసీ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన 38వ వార్షికోత్సవంలో భాగంగా కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా హరిప్రసాద్, కార్యదర్శిగా రామిరెడ్డి, సహాయకార్యదర్శిగా పూర్ణ చంద్రరావు, ట్రెజరర్‌గా సుబ్బారావు ఎన్నికయ్యారు. నెల్లూరు డివిజన్ అధ్యక్షులు సుందరబాబు, జనరల్ సెక్రటరీ ప్రసాద్ మంజుల ముఖ్య అతిథులుగా హాజరై ఎన్నిక నిర్వహించారు. కమిటీ ప్రతినిధులను సన్మానించారు.

సీహెచ్‌వో ఉద్యోగ విరమణ

యద్దనపూడి,(మార్టూరు)మే31(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌వోగా పనిచేసిన టీవీ శివప్రసాద్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రీహర్ష ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు.

గ్రామీణ విద్య ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట

పర్చూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ విద్యను మెరుగు పరచడానికి ప్రజా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, భవనాల మరమ్మతులు తదితర అంశాలకు సంబంధించి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసింది. పాఠశాలల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేవిధంగా కృషి చేశారు. సర్వశిక్షా అభయాన్ పథకం కింద నియోజకవర్గానికి రూ.1.14 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది.

మౌలిక వసతుల కల్పనా ఇలా

నియోజకవర్గంలోని పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులకు నిధులు కేటాయించారు. అందులో పర్చూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.9,37,500, దగ్గుబాడు ఉర్దూ మండల పరిషత్ ఉర్దూ పాఠశాలకు రూ.9,37,500, గర్నెపూడి ప్రాథమిక పాఠశాలకు రూ.9,37,500, కొడవలివారిపాలెం ఎంపీపీ పాఠశాలకు రూ9,37,500, వీరన్నపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.9,37,500 చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.26,60,000 విడుదలయ్యాయి. వీటిలో తిమిడితపాడు, దగ్గుబాడు, గర్నెపూడి, అడుసుమల్లి అంజయ్య మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, పర్చూరు గర్ల్స్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి కేటాయించారు. ఒక్కొక్క పాఠశాలలకు రూ.3,80,000 చొప్పున నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అదే విధంగా పర్చూరు నియోజకవర్గంలోని పలు పాఠశాల మరమ్మతులకు రూ.18,00,000 లక్షల నిధులు మంజూరయ్యాయి. చినగంజాం మండలంలోని మోటుపల్లి స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ.13 నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.


ప్రభుత్వ పాఠశాలలో అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు

దాతల సహకారంతో సీసీకెమెరాల ఏర్పాటు

● అభినందించిన పోలీసులు


బల్లికురవలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

బల్లికురవ. మే 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం బల్లికురవలో కొన్నేళ్లుగా సీసీకెమెరాలు మరుగున పడ్డాయి. ఇటీవల నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వై.నాగరాజు మండలకేంద్రంలో ప్రత్యేక నిఘా ఉండాలంటే సీసీ కెమెరాలు అవసరమని గుర్తించారు. బల్లికురవ గ్రామానికి చెందిన మండల టీడీపీ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, మరో దాత నాగబోయిన రాజాల సహకారంతో రూ.40 వేల విలువైన ఆరు సీసీ కెమెరాలను గ్రామానికి నలువైపులా ఏర్పాటు చేయించారు. ఈ కెమెరాతో గ్రామంపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ బల్లికురవ మండలంలో వేమరవరం, చెన్నుపల్లి గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని ముందు ముందు అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేయిస్తామన్నారు. కొత్తవ్యక్తులు ఎవరైన గ్రామాలలో సంచరిస్తుంటే వెంటనే తెలియజేయాలని కోరారు.

ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు ఏలూరి

తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బారెడ్డి


ఏలూరి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ నేతలు

చినగంజాం, మే.31(ఆంధ్రజ్యోతి) : సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పరిష్కరించడానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉంటాడని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు ఎమ్మెల్యే ఏలూరిసాంబశివరావు అని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, పర్చూరు నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు కోకి ఉదయభాస్కరరెడ్డిలు అన్నారు. మండలంలోని రాజుబంగారుపాలెం నుంచి పెదగంజాం గ్రామం వరకు, పెదగంజాం గ్రామం నుంచి ఆవులదొడ్డి కొత్తగొల్లపాలెం గ్రామం వరకు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా పెదగంజాం గ్రామం నుంచి ఎన్‌టీఆర్ వారధి వరకు పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని టీడీపీ నాయకులు శనివారం మోటారుసైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ వారిధిపై ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడు తూ అనేక ఏళ్లగా సరైన రహదారి, వంతెనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చి ఎన్టీఆర్ వారిధి నిర్మాణం చేపట్టారన్నారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను ఎమ్మెల్యే నెరవేర్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మరమ్మత్తులకు నోచుకొని పెదగంజాం, రాజుబంగారుపాలెం వయా ఎన్టీఆర్ వారిధి, పెదగంజాం, ఆవులదొడ్డికొత్తగొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.15కోట్ల రూపాయిలు మంజూరు చేయడంతో ప్రభుత్వానికి ఆ ప్రాంతవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెదగంజాం గ్రామ సర్పంచ్ నక్కల కృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ఆసోది బ్రహ్మారెడ్డి, బీసీ సెల్ నాయకులు వాటుపల్లి ఏడుకొండలు, మున్నంవారిపాలెం, కొత్తపాలెం ఎంపీటీసీలు నాగాంజనేయులు, రాంబాబురెడ్డి, భోగిరెడ్డి కోటిరెడ్డి, ఆసోది వెంకటఅంజిరెడ్డి, కొక్కిలిగడ్డ విష్ణు, మాచవరపు రాజేష్, కొడూరి శ్రీనివాసులు, గడ్డం కోటయ్యలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు

● రోటరీక్లబ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో నిర్వహణ


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పంగులూరు, మే 31(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. రోటరీక్లబ్, శంకర్ కంటి వైద్యశాల వారు పంగులూరు రోటరీ క్లబ్ భవన ప్రాంగణంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో శంకర్ కంటివైద్యశాలకు చెందిన డాక్టర్ శ్యామ్‌దీప్, డాక్టర్ రమ్య 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 140 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరంగా గుర్తించినట్లు క్లబ్ అధ్యక్షులు షేక్ కాలేషావలి, కార్యదర్శి డాక్టర్ బత్తుల వీరనారాయణ తెలిపారు. గతంలో ఆపరేషన్లు చేయించుకున్న 10 మందికి ఉచితంగా కళ్ళజోళ్లు అందచేశారు. ప్రతి నెల ఆఖరి శనివారం రోటరీక్లబ్ భవన ప్రాంగణంలో కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శంకర్ కంటి వైద్యశాల ఇన్‌చార్జ్ డాక్టర్ గంగాధర్, రోటరీ సభ్యులు రాయిణి రామారావు, కరణం హనుమంతరావు, విశ్రాంత ప్రొఫెసర్, బండారుపల్లి రమేష్, తాటి సుబ్బారావు, బాచిన వెంకటరామారావు పాల్గొన్నారు.

ఇలా అయితే రాకపోకలు సాగేదెలా..?

● అధ్వానంగా దేవరపల్లి అర్‌అండ్‌బీ రోడ్డు


రాళ్లు తేలి అధ్వానంగా మారిన దేవరపల్లి రోడ్డు

పర్చూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం దేవరపల్లి గ్రామంలోని అర్అండ్ బీ రోడ్డు అధ్వానంగా తయారైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోక పోవడంతో రహదారుల పరిస్థితి దయనీయంగా మారింది. కనీసం మరమ్మతులు కూడా చేపట్టక పోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఎక్కడ చూసిన పెద్దపెద్ద గుంతలు దర్శనమిస్తున్నాయి. దీంతో రాకపోకలు సాగించాలంటే ప్రజలు అల్లాడాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అర్అండ్‌బీ అధికారులు దృష్టిసారించి కనీస మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కోలలపూడిలో నేత్రదానం


సుబ్బాయమ్మ (ఫైల్)

మార్టూరు, మే31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన కందిమళ్ల సుబ్బాయమ్మ (90) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆమె కొంతకాలంగా చిలకలూరిపేటలో కుమారుడు అంజిబాబు ఇంటిలో ఉంటున్నారు. ఆమె మృతదేహాన్ని కోలలపూడి గ్రామంలోని సొంతింటికి తీసుకువచ్చారు. అయితే కుమారుడు అంజిబాబు గతంలో రోటరీ క్లబ్ కు ఇచ్చిన మాట ప్రకారం చనిపోయిన తల్లి సుబ్బాయమ్మ నేత్రాలను పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి వారికి దానం చేశారు. దీంతో కంటి ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు సుబ్బాయమ్మ నేత్రాలను సేకరించారు. గతంలో మృతిచెందిన సుబ్బాయమ్మ భర్త వెంకటనారాయణ కూడా తన నేత్రాలను దానం చేయడం విశేషం. ఇదిలా ఉండగా సుబ్బాయమ్మ మృతదేహానికి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, శ్రీశైలం కమ్మ సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, తదితరులు సుబ్బాయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కళ్లజోళ్ల పంపిణీ


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మార్టూరు, మే31 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో శనివారం 214 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఇటీవల పర్చూరు మండలంలోని చెరుకూరులో ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో ఆపరేషను చేయించుకున్న రోగులకు పెదకాకాని శంకర కంటి వైద్యశాల నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యులు రోగులకు కళ్లజోళ్లను, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి వచ్చిన రోగులకు సేవాగ్రూప్స్‌గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు.అదేవిదంగా రోగులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు.

అప్పుడు ట్రాక్టర్లతో .. ఇప్పుడు మోటార్లతో..!

ఇంకొల్లు,మే 31,(ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రం ఇంకొల్లులోని నాగులచెరువుకు నీటిని నింపేందుకు అధికారులు భగీరథ యత్నాలు చేస్తున్నారు. ఏటా వేసవిలో చెరువు నీరు ఎండిపోవడం, సాగర్ జలాలు వచ్చినప్పుడు నీటిని చెరువుకు తోడిపోయడం పరిపాటిగా మారింది. గతంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి నీటిని నింపే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం మోటార్లతో నీటిని నింపుతున్నారు. తద్వారా కొంత మేర అధికారులు ఖర్చు తగ్గించుకున్నారు. అయితే శాశ్వత పరిష్కారంపై అధికారులు దృష్టిసారించలేదు. సాగర్ నీరు వచ్చిన ప్రతిసారి లక్షలకు లక్షలు వెచ్చించి నీటిని తోడిపోయాల్సి వస్తోంది.



నీటిని తోడిపోస్తున్న ట్రాక్టర్లు(ఫైల్), ప్రస్తుతం నీటిని తోడిపోస్తున్న మోటార్లు

సుమారు 20వేల జనాభా కలిగిన ఇంకొల్లులో నీటి వినియోగం ఎక్కువగా ఉంది. ఇక్కడ ఏడాదిలో మూడునాలుగు విడతలుగా చెరువును నింపాల్సి వస్తోంది. ఇందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు శాశ్వత పరిష్కారం కోసం దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. మార్కెట్ యార్డు సమీపంలో సాగర్ కాలువ నుంచి కిలోమీటరు మేర కాల్వను ప్రతిసారి జెసిబితో పూడికతీయాలి. అంతేకాకుండా చెరువును నీటితో నింపే క్రమంలో సైడ్‌డ్రైన్ ద్వారా చెరువుకు నీటిని నింపాల్సిన పరిస్థితి. తద్వారా మురుగునీరు, త్రాగునీరు కలసి చెరువులోకి చేరుకుంటున్నాయి. ప్రస్తుతం చెరువులు నింపేందుకు సాగర్ జలాలు విడుదల కావడంతో నాలుగు రోజులుగా నీటిని పంపింగు చేస్తున్నారు. నీరు కలుషితం అవుతున్నప్పటికీ, అనివార్య పరిస్థితుల్లో ప్రజలు ఈ నీటిని వినియోగిస్తున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న కృష్ణ అభిమానులు

చీరాల, మే 31 (ఆంధ్రజ్యోతి) : దివంగత సినీహీరో ఘటమనేని కృష్ణ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డా.శ్రీకాంత్, డా. సుభాషిణి పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో అభిమానులు శ్రీధర్, వేణుగోపాల్‌రావు, శ్రీను, ప్రసాద్, సూరిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.